# నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి

- మూడోసారి ప్రధాని మోదీనే
- రాజస్తాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ

*తొర్రూరు, ప్రభాతవార్త,*

ప్రధాని నరేంద్ర మోదీ తోనే దేశాభివృద్ధి సాధ్యమని ముచ్చటగా మూడోసారి కూడ ప్రధాని మోడీ అవతారని బిజేపీ రాజస్తాన్ ముఖ్య మంత్రి భజన్ లాల్ శర్మ దీమా వ్యక్తం చేశారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రలో బిజేపీ



5 పేజీలో

వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 10, మే 2024 16 పేజీలు

# వరంగల్‌పై సీఎం స్పెషల్ ఫోకస్



2 లో..

ఎమ్మెల్యేల పనితీరు అద్దం పట్టనున్న 'వరంగల్ లోకసభ ఎన్నిక'

- మడికొండ, రేగొండలో జనజాతరలకు హాజరు
- వరంగల్, హనుమకొండలో రోడ్‌షోలు
- జనజాతరలకు, రోడ్‌షోలకు పోటెత్తిన జనం
- కడియం కావ్య గెలుపే లక్ష్యంగా సీఎం పర్యటనలు
- కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపిన రేవంత్‌రెడ్డి
- హస్తంలో చేరికలు తెస్తున్న చీలికలు

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న లోకసభ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చాలెంజ్‌గా మారాయి. టిక్కెట్ కేటాయింపుల నుంచి మొదలుకుని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపును సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. టిక్కెట్ కేటాయింపులో వరంగల్ లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపిక పరంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి కేటాయించారు. దీనికి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన డాక్టర్ కడియం కావ్యను, ఆమె తండ్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్‌లో చేర్పించుకోవడమే నిదర్శనంగా నిలుస్తుంది. ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు డాక్టర్ కడియం కావ్యను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం వరంగల్ లోకసభ నియోజక వర్గం లోని ఒక మంత్రికి, టిక్కెట్‌ను ఆశించిన నేతలకు అసలే ఇష్టం లేదనే ప్రచారం కొన సాగింది. అయినప్పటికీ వరంగల్ లోకసభ ఎస్సీ నియోజకవర్గ టిక్కెట్‌ను డాక్టర్ కడియం కావ్యకు కేటాయించడం గమనార్హం. ఇలా లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

# మెలుకో ఓటరన్న మెలుకో



*మహబూబాబాద్, ప్రభాతవార్త*

2 లో.. త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల నాయకులు డబ్బుతో ఓటరును కోనాలని విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు. అట్టి ఓటును అమ్ముకుంటే మీ బిడ్డల బంగారు భవిష్యత్తు వారి వద్ద తాకట్టు పెట్టినట్టే. సరైన నాయకున్ని ఎన్నుకుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. మీ వజ్రం

**ఓటు అమ్ముకుంటే మీ బిడ్డల భవిష్యత్తు తాకట్టు పెట్టినట్టే**

**సరైన నాయకున్ని ఎన్నుకుంటే దేశం సుభిక్షంగా ఉంటుంది**

**మీ ఒక్క ఓటు దేశ భవిష్యత్తును మారుస్తుంది**






# మెలుకో..ఓటరన్న మెలుకో

మొదటి పేజీ తరువాయి :




లాంటి ఓటుకు దేశ భవిష్యత్తును సైతం మార్చే శక్తి ఉంది. మీరు ఓటేసే ముందు ఒక్కసారి ఆలోచించి మీ జిల్లాకు, రాష్ట్రానికి, మీ దేశానికి సైనికుల్లా పనిచేసే నాయకున్ని ఎన్నుకుంటేనే రేపటి భావితరాల భవిష్యత్తు బాగుంటుంది. రాజకీయ నాయకులు ఇచ్చే 100, 50కి చేతులు చాచితే రాబోయే ఐదు సంవత్సరాలు వారి వద్ద తల తాకట్టు పెట్టినట్టే. రేపు ఏదైనా అభివృద్ధి గురించి మాట్లాడాలన్నా ఆ రోజు ఇచ్చిన డబ్బు మనను మాట్లాడనీయకుండా కట్టిపడేస్తుంది. మీరు ఆ వంద, యాభై తీసుకో కుకుండా ఉండి ఉంటే ఎలాంటి రాజకీయనాయకున్ని అయినా రోడ్డుమీద నిలదీసే హక్కు ఓటరుగా మీకు ఉంటుంది. వారిచ్చే మందుబాటిళ్లు, చీరా జాకెట్‌కు

**కక్కుర్తి పడితే మనం ఐదుసంవత్సరాలు వారి వద్ద బాని బ్రతుకు బతకాల్సిందే.**

అదేవిధంగా ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు మా ఒక్క ఓటు వేయకుంటే ఏమైతుంది అనుకోకుండా ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకుందాం. మీరు ఏ పార్టీ నాయకుడైనా వారు ఎలాంటి వారు అని ఆలోచించి ప్రజలకు ఉపయోగపడే నాయకులను ఎన్ను కోవాలి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న యువత ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవడంలో వెను కంజలో ఉన్నారు. కొత్త సినిమా వచ్చిందంటే క్యూలైన్లో బారులు తీరే జనం, షాపింగ్ మాల్‌లో గంటల కొద్ది ఎదురు చూస్తూ కుర్చునా పర్వలేద నుకునే వారు ఓటు హక్కు వినియోగించు కోవడంలో క్యూలైన్లో నిల్చోవడంలో ఇబ్బంది పడుతున్నారు. దేశ భవిష్యత్తును కాపాడే ఓటుహక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశ సార్వ భౌమాధికారాన్ని సామాన్యు లకు అందించవచ్చు.

# వరంగల్‌పై సీఎం స్పెషల్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి :

డాక్టర్ కడియం కావ్యకు కేటాయించిన కొద్ది రోజుల వరకు కాంగ్రెస్‌లో స్థబ్ధత నెలకొంది. నియోజకవర్గ సన్నాహక సమావేశాల పేరుతో కదలిక వచ్చినప్పటికీ అసమ్మతి రాగం వినిపిస్తూనే ఉంది. ఈ క్రమంలో వరంగల్ లోకసభ నియోజకవర్గ పరిధిలోని మంత్రితో పాటు ఎమ్మెల్యేలను, టిక్కెట్ ఆశించిన భంగపడిన నేతలను, ఇతర ముఖ్య నేతలను సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడారు. స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు చేర్చుకున్నాం..? డాక్టర్ కడియం కావ్యకు వరంగల్ లోకసభ కాంగ్రెస్ టిక్కెట్‌ను కేటాయించాల్సిన పరిస్థితిని వారికి వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారికి వరంగల్ లోకసభను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం అనంతరం వరంగల్ లోకసభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తూనే ఇతర పార్టీల నుంచి చేరికలను ముమ్మరం చేశారు.

**జనజాతరలతో జోష్..**

వరంగల్ లోకసభపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ చేశారనడానికి జనజాతరలే నిదర్శనంగా నిలుస్తాయి. గత నెల 24న హనుమకొండ జిల్లాలోని మడికొండ, 30న భూపాలపల్లి జిల్లాలోని రేగొండలో జనజాతరలతో పాటు ఈ నెల8వ తేదీన వరంగల్, హనుమకొండ పట్టణ కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పాల్గొని కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్‌ను నింపారు. మడికొండలో నిర్వహించిన జనజాతరలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి తానే స్వయంగా చొరవ చూపినట్లు ప్రకటించారు. దీంతో అసంతృప్తులకు సీఎం నేరుగా చెక్ పెట్టడంతో పాటు ఎమ్మెల్యేలకు వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఎంత ప్రధానమైందో చెప్పకనే చెప్పడంతో పాటు ఇన్‌డైరెక్ట్‌గా ఆర్డర్ పాస్ చేసినట్లయింది. మూడు సార్లు వరంగల్ లోకసభ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించడం చర్చనీయాంశంగా మారింది. వరంగల్ లోకసభ ఎన్నికను సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారనే ప్రచారం కూడా తీవ్ర స్థాయిలో జరుగుతుంది. కడియం కావ్య గెలుపే లక్ష్యంగా వరంగల్ లోకసభ నియోజకవర్గ పరిధిలో పలుమార్లు పర్యటించారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎమ్మెల్యేల పనితీరుకు అద్దం..**

లోకసభ ఎన్నికలు ఎమ్మెల్యేల పనితీరుకు అద్దంపట్టనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన కొద్ది నెలలకే ఎమ్మెల్యేలకు లోకసభ ఎన్నికలు పరీక్షగా మారాయి. లోకసభ ఎన్నికల ఫలితాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ మెజారిటీ సాధించే విధంగా సంబంధిత ఎమ్మెల్యేలు శ్రమిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాలో కార్నర్ మీటింగ్‌లను, ఇంటింటా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. లోకసభ ఎన్నికల ఫలితాల అనంతరం వెలువడే ఫలితాల్లో మెజారిటీ ఉండేలా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చర్యలు తీసుకుంటున్నారు. రానున్న రోజుల్లో సీఎం స్థాయిలో తమ పనితీరును నిరూపించుకునేందుకు ఈ లోకసభ ఎన్నికల ఫలితాలు దోహదం చేయనుండడంతో ఎమ్మెల్యేలు తనదైన శైలిలో ఇతరపార్టీల వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నాయి. లోకసభ ఎన్నికల ప్రచారం ముగిసే వరకు మరోమారు వరంగల్ లోకసభ నియోజకవర్గ పరిధిలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారనే ప్రచారం కొనసాగుతుంది. ఏదిఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని లోకసభ స్థానాలతో పోల్చితే..వరంగల్ లోకసభ స్థానం గెలుపు సీఎంకు ప్రతిష్టాత్మకంగా మారిందని చెప్పవచ్చు.

**చేరికలపై రగడ..**

**వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొద్ది రోజుల నుంచి దుమారం రేపుతున్నాయి. నేతల మధ్య వివాదానికి దారి తీస్తున్నాయి. దీంతో ఆయా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు గుప్పుమంటున్నాయి. తాజాగా పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాశ్‌రెడ్డి, స్థానిక మంత్రి కొండా సురేఖ మధ్య విభేదాలకు దారితీసింది. వీరి ఇద్దరి మధ్య చేరికలపై జరిగిన ఫోన్ సంభాషణ బయటకు రావడంతో జిల్లాలో హాట్‌టాపిగ్ మారింది. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు కొందరు ఆ పార్టీని వీడి హస్తం పార్టీలో చేరుతుండటాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు కొందరు వ్యతిరేకించారు. పరకాల, పాలకుర్తి, హనుమకొండ, వర్ధన్నపేట తదితర నియోజక వర్గాల్లో కూడా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరటంపై హస్తం పార్టీలోని పాత క్యాడర్ వ్యతిరేకిస్తోంది. ఇలా వివిధ నియోజకవర్గాల్లో చేరికల పట్ల కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త క్యాడర్ మధ్య లొల్లి నడుస్తోంది. విభేదాలతో పార్టీలో గ్రూపులు, వర్గపోరు పెరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో చోటు చేసుకుంటున్న ఈ పరిస్థితి ఎటు దారి తీస్తుందోనని కాంగ్రెస్ అభ్యర్థిలో ఆందోళన మొదలైంది.**

## గాలోచ్చినా...వర్షమొచ్చినా..!

### -కరెంట్ పోయే కాలమొచ్చింది

పరకాల-ప్రభాతవార్త:

అసలే ఎండాకాలం,ఒకవైపు వడగాలి,మరోవైపు ఉక్కబోత,ఉష్ణోగ్రత తీవ్రతకు అప్పుడప్పుడు కరెంట్ పోతుంది.ఇదే సమయంలో వడగాలుల గాలిదుమారం లేచిందంటే చాలు దానికదే కరెంట్ నిలిచిపోతుంది. దానికి తోడు వర్షం వచ్చిందంటే తగ్గేదాకా కరెంట్ సరఫరా స్థంభించి పోతుంది.వేసవికాలంలో వీచే ఈదురు గాలులతో చెట్లు కూలిపోవడం,చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగల తెగిపోవడం జరుగుతుంటుంది.ఆ లోపాన్ని గుర్తించి సరి చేయడానికి గంటల తరబడి కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది.పరకాలలోని కొన్ని వీధుల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై విద్యుత్ అధిక లోడ్ పడి తరుచూ అంతరాయం ఏర్పడుతూ ఉంటుంది.ఇలా రాత్రిపూట జరుగుతుండడంతో సమాచారం అందించే అవకాశం లేక రాత్రంతా చీకట్లో ఉక్కబోత,దోమల కాట్లతో కునుకురాని నిద్ర తీయాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.ఈ వేసవిలో కరెంట్ ఎప్పుడు ఉంటుందో అని కాదు,ఎప్పుడు పోతుందోనని భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.కాగా ఈ సమస్యపై విద్యుత్ శాఖ ప్రధానంగా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

## వాహన తనిఖీల్లో పట్టుబడిన క్రీడా వస్తువులు సీజ్

### - మట్వాడా ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి

వరంగల్ కలెక్టరేట్, మే 9, ప్రభాతవార్త:



వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు వరంగల్ ఏసిసి నందిరాం నాయక్ ఆదేశానుసారం ఎంజిఎం సర్కిల్ సమీపంలో చెక్‌పోస్ట్ వద్ద తనికీ నిర్వహించడం జరిగింది. వరంగల్ జిల్లా ఎన్నికల రిటైర్మెంట్ అదికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల నేపథ్యంలో వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ భారీగా క్రీడలకు సంబంధించి టీషర్ట్స్, షూస్, లోయర్‌లు దాదాపు 1,45,000 రూపాయలు విలువ చేసే 830 బాక్స్ లను ఎలాంటి ఆధారాలు తరలిస్తున్న సందర్భంగా మట్వాడా ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి సీజ్ చేశారు. సీజ్ చేసిన వస్తువులను ఎన్నికల అధి కారులకు అందజేయండం జరిగింది.

## ఉపాధి కూలీల చుట్టూ ఎన్నికల ప్రచారంలో నాయకులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు పోటా పోటీగా ఉదయం పూటనే ఉపాది కూలీల వద్దకు ప్రచారానికి వెళ్తున్నారు.గ్రామాలలో వ్యవసాయ పనులు తగ్గి ఉపాది పనులకు ప్రజలు అధికంగా వెళ్తుండడంతో వివిధ పార్టీల నాయకులు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి తమ తమ మానిఫెస్టోలో ప్రచారం నిర్వహిస్తున్నారు.ఎన్నికల ప్రచారం కోసం వెళ్లే నాయకులకు ఒక చోట వందల సంఖ్యలో ఉపాది కూలీలు ఉండడంతో తక్కువ సమయంలో ఎక్కువ ప్రచారం నిర్వహించొచ్చని నాయకులు ఉదయమే ఉపాది కూలీల వద్దకు పరుగు పెడుతున్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన భద్రకాళి భద్రేశ్వర కళ్యాణం మహోత్సవాలు

- **భద్రకాళి భద్రేశ్వరులకు అంకురార్పణ**
- **ఉత్సవాల మొదటి రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లింపు**
- **ఉభయ దాతలుగా వ్యవహరించిన ఉమ్మడి వరంగల్ మున్నూరు కాపు సంఘం**
- **అమ్మవారి కళ్యాణానికి తలంబ్రాలు అందించిన వరంగల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ విష్ణువర్ధన్**

వరంగల్ కలెక్టరేట్, మే 9, ప్రభాతవార్త:

ఓరుగల్లు నగరానికి ఇలావేల్పు దైవంగా కొలిచే చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఎంతో మహిమాన్వితమైన శ్రీ భద్రకాళి దేవాలయంలో గురువారం శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభించడం జరిగింద ఆలయ ప్రదాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ బ్రహ్మోత్సవాలు పది రోజులు అంగరంగ వైభవంగా వేద మంత్రాలతో, హోమాలతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉత్సవాలు మొదటి రోజు అంకురార్పణ, అమ్మవారికి నిత్యాహ్నికం చేసి బ్రహ్మోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. భద్రకాళి భద్రేశ్వరులకు పూజారి కార్యక్రమాలు నిర్వహించే ముందుగా గణపతి పూజ పుణ్యాహవాచనం, నాంది, విడాహవాచనం బ్రహ్మకూర్చ హోమం, పంచగవ్య ప్రాసన, రుత్విగ్వరణం, మధుపర్క విధి జరిపి వాస్తు యాగం, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, ద్వజాదివాస కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాల ప్రారంభోత్సవాలలో వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. వారిలో వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య నేతృత్వంలో మేల కాలాలతో పట్టు చీరలు పూజా ద్రవ్యాలు అమ్మవారికి సమర్పించి పూజారికాములు నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్, కొండ దేవయ్యతో పాటు మున్నూరు కాపు సంఘం ఉమ్మడి జిల్లా పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 12వ తేదీన అమ్మవారి కళ్యాణోత్సవానికి తలంబ్రాల బియ్యంను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజనల్ మేనేజర్‌గా వచ్చిన విష్ణువర్ధన్ అందించి అమ్మవారిని దర్శింంచుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ బ్రహ్మోత్సవాలకు ఆలయ ప్రాంగణమంతా భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, పెండాల్సు, చల్లటి తాగునీరు, ఉచిత ప్రసాద వితరణ మొదలగు అన్ని కార్య నిర్వాహణాధికారి ఏర్పాటు చేశారు. నేడు ఉదయం 11 గంటలకు బజారోహణ కార్యక్రమం 10 రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలు ప్రారంభవుతాయని యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని భద్రకాళి శేషు ఆలయ ప్రధాన అర్చకులు వారు తెలిపారు.



# మంటలు అంటుకొని రైతు మృతి

**చెన్నారావుపేట, మే 9, ప్రభాతవార్త**

వ్యవసాయ బావి వద్ద మంటలు అంటుకొని రైతు మృతిచెందిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గురువారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి. గ్రామానికి చెందిన అల్లంనేని పాపారావు(72) అనే రైతు తన చేనులోని మొక్కజొన్న చొప్పకాలపెడుతుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ప్రకాష్‌రావు అనే వ్యక్తి మొక్కజొన్న చేనుకు మంటలు అటుకోగా మంటలు ఆర్పే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. కాగా వ్యవసాయ బావి వద్ద మంటల్లో ప్రమాదవశాత్తు రైతు మృతిచెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఇట్టి ఘటనపై మృతుడి భార్య అల్లంనేని లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు.

– రైతు మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే విచారం....

రైతు అకాల మృతి పట్ల నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన అల్లంనేని పాపారావు అనే రైతు





వ్యవసాయ బావి వద్ద ప్రమదవశాత్తు మంటలు అంటుకొని మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే సంఘటన స్థలానికి చేరుకొని రైతు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ ఎంపిపి జక్క అశోక్‌యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, క్లస్టర్ బాధ్యులు బద్దునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, కేశవరెడ్డి దేవ్‌సింగ్, రవి తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

**మహాముత్తారం, మే 9, ప్రభాతవార్త**



మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు జాడి కీర్తిబాయి మండలంలోని నిమ్మగూడెం సమీపంలోని మైసమ్మ గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడిక్కడే మృతి చెందింది. ఆమె భర్త జాడి రాజయ్యకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. జాడి కీర్తిబాయి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటు పార్టీకి విశేష సేవలు అందించారని పలువురు తెలిపారు. తను అకాల మరణం పట్ల కాంగ్రెస్ నాయకులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నట్లు తెలిపారు.

# విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

## గూడూరులో విశాదం

**గూడూరు, మే 9, ప్రభాతవార్త**

విద్యుత్ ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటన గూడూరు పట్టణంలో విశాదం నింపింది. పట్టణంలోని ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. గూడూరులో కంగన్‌హాల్ వ్యాపారి గంప యుగంధర్ పెద్ద కుమారుడు గంప సౌమితేష్ అలియాస్ సాయి (26) తమ ఇంటి వద్ద ప్రమాద వశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందాడు. ఆరోజు రాత్రి సౌమితేష్ ఇంటి స్లాబ్‌పైకి వెళ్లిన సమయంలో సంభవించిన గాలి దుమారానికి స్లాబ్ పిల్లర్‌పై ఉన్న ఇనుపరాడ్ పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ లైన్‌పై పడింది. ఆ రాడ్ ప్రమాదవశాత్తు సౌమితేష్ చేతికి తగలడంతో ఆయన విద్యుదా ఘాతానికి గురై మృతి చెందాడు. పట్టణవాసులందరికీ సుపరిచితుడుగా ఉన్న సౌమితేష్ హఠాన్మరణం పలువురిని కంటతడి పెట్టించింది. పట్టణంలోని శివాలయం, లక్ష్మీనారాయణస్వామి దేవాలయాల్లో ఏ దైవ కార్యక్రమం జరిగినా అందరితో పాటు హుషారుగా పనులు చేసే సౌమితేష్ మరణ వార్త మిత్రులను కలచి వేసింది. కుటుంబ సభ్యులు, సమీప బంధువులు కన్నీ రువ ఌన్నీరుగా విలపించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధు మిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య సౌమితేష్



అంత్యక్రియలు నిర్వహించారు. తనయుడికి తండ్రే తలకొరివి పెట్టే విధంగా వచ్చిన పరిస్థితి చూసి స్థానికులు విలపి ంచారు. కాగా తండ్రి యుగంధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నగేష్ తెలి పారు. ఇదిలా ఉండగా పలువురు స్థానిక ప్రముఖులు సౌమి తే ష్‌కు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కాపర్‌వైర్ దొంగతనం కేసులో నింధితులు అరెస్టు

**ఏటూర్‌నాగారం, మే 09, ప్రభాతవార్త:**

ఈనెల 3వ తేదీన దేవాదుల పంప్‌హౌస్ వద్ద ఉన్న గంగారం సబ్ స్టేషన్‌లో సుమారు 300 మీటర్ల కాపర్ వైర్ దొంగిలించిన 5 మంది దుండగులు గురువారం పోలీసులకు పట్టుబడ్డారు. ఏటూర్‌నాగారం సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం ......పస్రాపూర్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కమలాపురం నుండి రెండు ద్విచక్ర వాహనాలపైన ఐదుగురు వ్యక్తులు వస్తున్నారని, అనుమానస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని ఈ ఐదుగురు వ్యక్తుల్లో నిమ్మల వినయ్ కుమార్ అనే వ్యక్తి పాత నేరస్తుడని, అతని వద్ద ఒక కత్తి కూడా ఉందని తెలిపారు. ఈ మేరకు ఐదుగురిని పూర్తి స్థాయిలో విచారించగా, ఈ నెల 3వ తేదీన కన్నాయిగూడెం మండల పరిధిలోని దేవాదుల పంప్ హౌస్ వద్ద ఉన్న గంగారం కరెంట్ సబ్ స్టేషన్‌లో ప్రవేశించి అక్కడ విధుల్లో ఉన్నటువంటి సిబ్బందిని కొట్టి, బెదిరించి అక్కడున్నటువంటి 300 మీటర్ల కాపర్ వైర్ దీని విలువ రూ. 50000 వేల విలువగల కాపర్ వైర్‌ను దొంగిలించి అట్టి కాపర్‌వైర్‌ను కమలాపురంలో కాల్చి కాల్చగా వచ్చిన కాపర్ తీగను బొరె నర్సాపూర్‌లో పాత ఇనుప సామాను కొనే దండుగుల లక్ష్మయ్య అనే వ్యక్తికి కిలో రూ. 500 చొప్పున 51 కిలోల కాపర్ తీగను అమ్మి అతని వద్ద నుండి రూ. 25000 తీసుకున్నారని తెలిపారు. కాపర్‌వైర్‌ను అమ్మగా వచ్చినటువంటి రూ 25వేలను ఈ ఐదుగురు వ్యక్తులు నిమ్మల వినయ్ కుమార్ పుట్టిన రోజు ఉండటంతో అట్టి డబ్బును జల్సా చేశామని ఒప్పుకున్నారని తెలిపారు. దొంగతనం చేసిన



వ్యక్తులలో ఎ1 కమలాపురం, గొల్లవాడకు చెందిన నిమ్మల వినయ్ కుమార్ (చింటు), ఎ2, కమలాపురం, మంగపేట గ్రామం ఎస్‌కె. పాషా తండ్రి నాగుల్‌మీరా 24 సంవత్సరాలు వృత్తి మేస్త్రి, ఎ3 కమలాపురం గ్రామం పండి మాధవరావు తండ్రి గురవయ్య, 21 సంవత్సరాలు విద్యార్థి, మోట్లాగూడెం మల్లూరు గ్రామానికి చెందిన పోలుగుపల్లి సాయి కిషోర్ తండ్రి సత్తిబాబు 22 సంవత్సరాలు ఏ4గా, కమలాపురానికి చెందని శశి తండ్రి జగన్ మోహన్ 19 సంవత్సరాలు ఏ5లుగా గుర్తించి కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు.

# ఇసుక తవ్వకాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## లోతుగా తవ్వకాలు జరిపినట్లు గుర్తించిన అధికారులు

**ఏటూర్‌నాగారం, మే 09, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఇసుక క్వారీల యజమానులు గోదావరిలో ఇష్టానుసారంగా పరిమితికి మించి ఇసుక తవ్వకాలు జరిపితే ర్యలు తప్పవని విజిలెన్స్ ఏజి హరిచంద్ర ప్రసాద్ హెచ్చరించారు. ఇసుక క్వారీలలో పరిమితికి మించి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారనే సమాచారం అందడంతో గురువారం విజిలెన్స్ ఇన్విరాల్మెంట్ ఏజి హరిచంద్ర ప్రసాద్ ఇతర అధికారులతో కలిసి ఏటూర్‌నాగారంలోని పలువురికి చెందినటువంటి మూడు ఇసుక క్వారీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విజిలెన్స్ ఏజి హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇసుక తవ్వకాలు లోతుగా తీయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు. పట్టా భూములు ఎక్కడి వరకు హద్దులున్నాయో అక్కడి వరకే ఇసుక తవ్వకాలు జరపాలని ఆదేశించారు. అలాగే రోజుకు లారీలతో ఎన్ని లోడ్‌ల ఇసుక తరలిస్తున్నారని ఆరా తీశారు. ఇసుక తోడితే భూమి కనిపించాలని కానీ, నీరు రావడం ఏమిటని క్వారీల యజమానులను ప్రశ్నించారు. అంటే మీరు ఎంత లోతుగా తవ్వకాలు జరుపుతున్నారనే విషం ఇట్టే అర్దమవుతుంన్నారు. ఈ సందర్భంగా లోడింగ్, అన్‌లోడింగ్ వివరాలను తెలుసుకున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడి మైనింగ్ జయరాజ్, ఏడి మైన్ సర్వేయర్ శైలజ, ఏడి ఆర్ఐ రాంమ్మూర్తి, గిర్దావర్ (ఆర్) కిరణ్ కుమార్, మండల సర్వేయర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



# కాంగ్రేస్ పార్టీలో చేరిన పీఏసీఎస్ ఇంచర్ల చైర్మన్

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మార్నేని**

ములుగు, మే 9, ప్రభాతవార్త : ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు గురువారం బిఆర్ఎస్ నుండి కాంగ్రేస్ పార్టీలో చేరారు. డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రేస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు సేవ చేసే అవకాశం కోసం పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# సుందరీకరణపై మాయని మచ్చ!

**-శిథిలమైన పరకాల డ్రైనేజీలు**

**-ఇది ఇరవై ఏండ్ల శాపం**

**-విమోచనం ఎప్పుడో మరి?**

*పరకాల-ప్రభాతవార్త:*

పరకాల పురపాలక సంఘంలో పదేండ్ల పాలనలో బిఆర్ఎస్ పాలకులు మాయని మచ్చను మిగిల్చారు. అందుకు శిథిలమైన డ్రైనేజీలే ప్రత్యక్ష సాక్షులు. గత 20 సంవత్సరాలుగా పరకాలను పట్టిపీడిస్తున్న శాపమిది. టిడిపి, బిఆర్ఎస్ పాలనా కాలంలో శిథిలమై పోయిన డ్రైనేజీలను మరమ్మత్తు చేసే చర్యలకు ఏనాడు పూనుకోలేదు. పూర్వం గ్రామపంచాయతీ వ్యవస్థలో నిర్మించిన డ్రైనేజీలు శిథిలమై, ఏ ఇంటి కాడ బురద అక్కడే నిల్వ ఉంటోంది. అయినా పురపాలకులకు గానీ, ప్రజా ప్రతినిధులకు గాని దానిపై పట్టింపు లేకుండా పోయింది.

**పురపాలకంలో 22 కౌన్సిలర్లు!**

పరకాల పురపాలక సంఘం పరిధిలో 22 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. ఏ కౌన్సిలర్ వార్డ్ పరిధిలో చూసిన శిథిలమైన డ్రైనేజీ దర్శనమిస్తాయి. కొందరు కౌన్సిలర్ల ఇంటి ముందేప పూడుకాపోయిన డ్రైనేజీలు ఉన్న ఆ కౌన్సిలర్ పట్టించుకోరు. జయ డీలక్స్ రూటులో ఆటో డ్రైవర్లు డ్రైనేజీ పూడ్చి వేసి ఆటో అడ్డాగా మార్చుకున్నా పురపాలక సంఘం పట్టించుకున్న దాఖలాలు లేవు. అలాగే 9వ వార్డు కౌన్సిలర్ పరిధిలోని శ్రీనివాస కాలనీ ప్రాంతంలో పరకాల-హుజురాబాద్ రహదారిలో ఏకంగా సైడు కాలువను మూసివేసి దానిమీద సరుకులు డంపు చేసుకోవడం





గమనార్హం. అలాగేమిగతా కౌన్సిలర్ల పరిధిలోనూ డ్రైనేజీ వ్యవస్థ హస్తవ్యస్థం.

**లోతట్టు ప్రాంతాల పరిస్థితి దుర్భరం...**

పరకాలలో ప్రధాన లోతట్టు ప్రాంతం మమతానగర్ పరిస్థితి మరి దుర్భరం. ఇక్కడ అసంపూర్తి డ్రైనేజీలు, దామెర చెరువు నాలాల కబ్జాతో నీరు ప్రవహించని దుస్థితి. మొగుళ్లపల్లి క్రాస్ రోడ్ నుంచి దామెర చెరువు వరద నీరంతా మమతానగర్ లోతట్టు ప్రాంతంలో చేరి సరుస్సుగా మారుతుంది. దాంతో ఆ ప్రాంత వాసులకు దారిలేకుండా కావడంతో అవస్థలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇలా ఒకటి రెండు రోజులు కాదు 7నెలల పాటు అడ్డదారుల్లో నడిచే పరిస్థితులను పురపాలకులకు, ఆనాటి ఎమ్మెల్యేలు శాపంగా మిగిల్చారని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారింది. కొత్త ఎమ్మెల్యే వచ్చిండు. ఈ ఎమ్మెల్యే అయినా ఆ 20 ఏండ్ల శాపం నుంచి విముక్తి కలిగిస్తాడా? అని ఆ ప్రాంతవాసులు ప్రశ్నిస్తున్నారు.

# సెక్టార్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలకపాత్ర**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సెక్టార్ అధికారులు ఎన్నికల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తూ అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా పోలింగ్‌రోజు ప్రతీ పోలింగ్‌కేంద్రంలో మాక్‌పోల్‌ను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. గురువారం



జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, ఏఆర్వో పాలకుర్తి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై సెక్టార్ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 869పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి సెక్టార్ అధికారి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారన్నారు. ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. సెక్టార్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎక్కడా కూడా ఎటువంటి నిర్లక్ష్యం



అలసత్వం తగదన్నారు. ఓటరు ట్రాకింగ్‌రిపోర్టు, స్క్రూటినీ నివేదికలో వివరాలను చాలా జాగ్రత్తగా నమోదు చేయాలని వివరించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్‌లపై స్టిక్కర్లను అత్యంత జాగ్రత్తగా అతికించాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టారన అధికారుల భూమిక చాలా ముఖ్యమన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని సెక్టార్ అధికారులు ముందుగానే సందర్శించి తమతమ పరిధిలోని ప్రతీ పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, పోలింగ్ కేంద్రం నంబర్, విద్యుత్, తాగునీరు, ఫర్నీచర్, టాయిలెట్స్, వీల్‌చైర్లు తదితర మౌళిక వసతులు ఉండేలా సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్‌కేంద్రాల్లో ఎలాంటి రాతలు ఉండకూడదన్నారు. డిస్ట్రిబ్యూసన్ సెంటర్‌లో ఆయా సెక్టార్‌కు చెందిన పోలింగ్‌కేంద్రాల వారీగా పోలింగ్ అధికారులకు సామాగ్రి పంపిణీ, బందోబస్తుతో ఈవీఎంలు, వీవీప్యాట్‌లను కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా సకాలంలో చేరాలని తెలిపారు. అంతకుముందు ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై సెక్టారన అధికారులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏఆర్వో, ఆర్డీవో డి.కొమురయ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఏఆర్వో, ఆర్డీవో డీఎస్.వెంకన్న, నోడల్ అధికారి, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ దాఖలు

*పోచమ్మ మైదాన్, మే09 ప్రభాతవార్త*

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి నామినేషన్లు దాఖలు చేశారు. వరంగల్-నల్గొండ-ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తరుపున గురువారం నల్గొండ కలెక్టరేట్ కార్యాలయంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవి కుమార్ ఒకసెట్టు నామినేషన్ పత్రాలు సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యేలు, బిజెపి ముఖ్య నాయ కులు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ అధికారులకు సౌకర్యాల కల్పన

*భూపాలపల్లి, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విధులకు హాజరయ్యే పోలింగ్ అధికారులకు పలు సౌకర్యాలు చేసినట్లు భూపాలపల్లి మున్సిపల్ కమీషనర్ టి రాజేశ్వర్ తెలిపారు. గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పంచాయతి అధికారి, మున్సిపల్ కమీషనర్, తహసీల్దార్, ఎంపిడివో అద్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్‌లలో పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు అవసరమైన త్రాగునీరు కల్పించటంతో పాటు పోలింగ్ అధికారులకు భోజన, వసతి సదూపాయం కల్పించటం జరిగిందని పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

## ప్రశాంత పోలింగ్‌కు సహకరించాలి

*గూడూరు, మే 9, ప్రభాతవార్త*



పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణం మధ్య నిర్వహించేందుకు ప్రజలు తమ వంతు సహకారమందించాలని గూడూరు సిఐ బాబురావు కోరారు. మండలంలోని అప్పరాజుపలి గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌లో ఈనెల 8 రాత్రి నిర్వహించిన ఎన్నికల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈనెల 13న పార్లమెంటు ఎన్నిల పోలింగ్ ప్రక్రియ ఉన్నందున ఓటర్లు ఎలాంటి ప్రలోభాలు, భయాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కే ంద్రాల వద్ద పోలీసులు అమలు చేసే నిబంధనలకు లోబడి ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనాలని కోరారు. పోలింగ్ రోజు రాజకీయ పార్టీల వారు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, పోలీసులు నిర్ణయించిన హద్దులను దాటి పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లే ప్రయత్నం చేయవద్దని కోరారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగులు మారుతున్న రాజకీయం

*పరకాల-ప్రభాతవార్త:*

నవ్విపోదురు నాకేంటి సిగ్గు అన్న రాజకీయ నాయకుల తీరు ప్రజలను ముక్కున వేలేసుకునేలా చేస్తోంది. పట్టుమని రెండేళ్లు కూడా ఒక పార్టీలో ఇమడలేని రాజకీయ నాయకులు ఇక సిద్ధాంతాలకు, ప్రజాస్వామ్యానికి ఏం విలువ నిస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు. పూటకో మాట మాట్లాడుతూ.. రోజుకో పార్టీలో తిరుగుతూ అధికారం, డబ్బు పరమావధిగా మారుతున్న రాజకీయాలకు ప్రజల ఏవగింపునకు గురవుతున్నాయి. దశాబ్దాల తరబడి పార్టీని నమ్ముకుంటూ పార్టీయే ప్రాణంగా బతికిన నాయకులు సైతం చిన్న కారణాలతో అలిగి పార్టీని వీడి వెళ్లిపోతుండటం అధినాయకులకు సైతం ఇబ్బందికరంగా మారుతోంది. ఒకప్పటి విలువలు ప్రస్తుత పార్టీల్లో లేవని, ఇప్పుడంతా రెడీమేడ్ నాయకులు వచ్చారని, చిన్న పంతాలకే పార్టీలు వీడుతూ వ్యక్తిగతంగా తమకు, పార్టీకి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. జాతీయ, ప్రాంతీయ పార్టీలు కూడా కార్పొరేట్ కల్చర్‌ను ప్రోత్సహిస్తూ డబ్బున్న వారికే పదవులు అందిస్తూ తమ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్న స్తుండటం రాజకీయాల్లో నూతిక విలువలు కోల్పోవడానికి ఒక కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కొందరు నాయకులు సామాజిక స్పృహ కంటే స్వలాభపేక్షతోనే రాజకీయాల్లోకి వస్తుండటంతో ప్రజలకు రాజకీయాల పట్ల ఏహ్యాభావం కలుగుతోంది. తుదిశ్వాస ఉన్నంత వరకు పార్టీలో కొనసాగుతానని రాజకీయ నాయకులు ప్రకటనలు నీటి మూటలవుతున్నాయి. ఆ పదానికే కొత్త అర్థం తీసుకొస్తున్నారని ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇకనైనా ప్రజలు మేల్కొని రంగులు మార్చే ఊసరవెల్లిలా మారిన రాజకీయ నాయకులు నైజాన్ని ఎండగట్టాలని ప్రజాస్వామ్య వాదులు కోరుతున్నారు.

## పోటాపోటీగా ప్రచారాల జోరు పెంచిన అభ్యర్థులు

*బయ్యారం, మే9, ప్రభాతవార్త*

లోక్‌సభ ఎన్నికల తేది దగ్గర పడడంతో మండలంలోని పలు గ్రామాల్లో వివిధ పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తల ప్రచారం ఒక్కసారిగా ఉధృత మైంది. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉండడంతో అభ్య ర్థులు హోరాహోరిగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓవైపు ఎండలు మండుతున్నప్పటికీ సమయం తక్కువగా ఉండడంతో ప్రచారం పైనే దృష్టిసారిస్తున్నారు. ప్రత్యక్షంగా ప్రజలను కలుస్తూ తమను గెలిపించాలంటే తమను గెలిపించాలంటూ అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల ప్రచారం ఈ నెల 11న సాయంత్రం 6గంటలకు ముగియనుంది.

**అధికారం లేకపోతే క్షణం ఉండలేకపోతున్నారు..**

గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు రాజకీయ వలసలు పెరిగిపోతున్నాయి. ఎన్నికల్లో తాము గెలిచి పార్టీ ఓడితే వెంటనే అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. గతంలో ఒక పార్టీలో ఉన్న వారు నేడు ఆ పార్టీ అధికారంలో లేకపోయే సరికి అధికారం ఉన్న పార్టీలోకి వలసలకు క్యూ కడుతున్నారు. అన్ని చోట్ల ఇదే తంతు. ఒక పార్టీని మించి మరో పార్టీ వలసలను ప్రొత్సహిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో అభ్యర్థి గెలుపు కోసం కృషిచేసిన సొంత క్యాడర్‌ను నట్టేట ముంచి నాయకులు స్వలాభం చూసు కుంటు న్నారనే ఆరోపణలున్నాయి. ఫిరాయింపుల నిరోదకచట్టం ఉన్నా అది అధికార పార్టీకి చుట్టంగా మారిందనే విమర్శలున్నాయి.

# సోమిడి శివారులో తడిసిన ధాన్యం

**పట్టించుకోని అధికారయంత్రాంగం**

**విలవిలాడుతున్న రైతాంగం**

**వెంటనే కొనుగోలు చేయాలి**

*కాజీపేట, ప్రభాతవార్త :*



కాజీపేట సోమిడి శివారులో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరిధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు విలవిలాడుతున్నారు. వర్షాలకు ముందే ధాన్యాన్ని సోమిడి, టేకులగూడెం రోడ్లపై ఆరబోశారు. ఇలా ఆరబోసిన ధాన్యాన్ని సకాలంలో కొనేవారే కరువైనారు. రైతులు గగ్గోలుపెట్టినా కొనుగోలు చేయకపోవడంతో కురిసిన వర్షాలకు ధాన్యం తడిసింది. మళ్ళీ వర్షాలు కురుస్తాయనే భయంతో తడిసిన ధాన్యంపై కవర్‌లు వేసి కాపలాకాస్తున్నారు. ఎండకు ధాన్యాన్ని ఆరబోయడానికి చేసిన ప్రయత్నాలు నెరవేరడం లేదు. ప్రతీ రోజు ఉదయం, పగలు అంతా ఎండ ఉండి సాయంత్రం సమయంలో మబ్బులు ఉంటుండడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. సోమిడి రైతులకు సంబంధించిన కొనుగోలు కేంద్రం నిర్వాహణపై నిరసన వ్యక్తమవుతుంది. ధాన్యం కొనుగోలు చేయడంలో జరుగుతున్న జాప్యంపై మండిపడుతున్నారు.

**రైతుల గోస పట్టించుకోరేం..?**

**కాయిత రాజ్‌కుమార్ యాదవ్ (పీపీసీ డైరెక్టర్)**



అకాల వర్షాలకు ముందే వరి ధాన్యం కొనుగోలు చేయాలని చేసిన విన్నపాలను సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ధాన్యం తడవ కుండా నివారణ చర్యలు తీసు కోలేదు. కనీసం కవర్‌లు అందించలేని పరిస్థితి నెలకొంది. దర్గా సొసైటీ పరిధిలో సోమిడి, టేకులగూడెం కొనుగోలు కేంద్రం జాప్యం వల్లనే వరి ధాన్యం తడిసి రైతులు నష్టపోయారు. ఇప్పటికైనా అధికారులు రానున్న రోజుల్లో కురిసే వర్షాలకు ధాన్యం తడవకుండా కవర్‌లను పంపిణీ చేయడంతో పాటు తడిసిన ధాన్యంను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నాం.




## ఎన్నికల సిబ్బందికి తగిన వసతులు కల్పించాలి

**పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు అచ్చ సుదర్శన్**

*నడికూడ,ప్రభాతవార్త:*



వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సిబ్బందికి తగిన వసతులు కల్పించాలని పి.ఆర్.టి.యు నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ ఎన్నికల కమిషన్‌ను కోరారు.ఈ నెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో విధుల్లో పాల్గొనే సిబ్బం దికి ఎండ తీవ్రత నుండి రక్షణ కల్పించ డానికి ప్రతి డిస్ట్రిబ్యూషన్ సెంటర్,పోలింగ్ సెంటర్‌లలో కూలర్లను ఏర్పాటు చేయాలని అన్నారు.అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రంలో ఎక్కువ కౌంటర్లు,సిబ్బందిని తీసుకెళ్లే వాహనాలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేయాలని,సిబ్బందికి వైద్య సదుపాయాలు,చల్లని తాగు నీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేవిధంగా,ఉద్యోగ ఉపాధ్యా యులకు అటెండెన్స్ సర్టిఫికెట్స్ అదే రోజు అందజేసేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు.ఎన్నికల సిబ్బంది తిరుగు ప్రయాణంలో సొంత ప్రాంతాలను వెళ్లే విధంగా వాహనాల సౌకర్యం కల్పించాలని ఆయన ఎన్నికల సంఘాన్ని విజ్ఞప్తి చేశారు.

# నరేంద్ర మోడీ తోనే దేశాభివృద్ధి

*మొదటి పేజి తరువాయి :*

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్య మంత్రి మాట్లాడుతూ దేశంలో బిజేపి అధికారంలోకి వచ్చిన తర్వాతనే భారత దేశానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని మూడోసారి కూడ ప్రధాని నరేంద్ర మోడీ కావాలనే దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా అస్థిరత, అశాంతి,విపత్తులు నెలకొన్నాయని భారత్ తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లితే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకే మళ్ళీ బిజేపికి పట్టం కట్టాలని ముఖ్య మంత్రి కోరారు.70 సంవత్సరాల పాటు పాలించిన కాంగ్రెస్ దేశానికి చేసిందేమి లేదని విమర్శించారు.అమలు కాని హామిలతో కాంగ్రెస్ పార్టీ మోసం చేయాలని చూస్తుందని ఓటర్లు అప్రమత్తంగా ఉండి ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు.బిజేపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని





మారుస్తారని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.వరంగల్ పార్లమెంట్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని మోడీ లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు.సుస్థిర పాలన అందించే సత్తా ఒక్క బిజేపికే ఉందన్నారు.వరంగల్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటి చైర్మన్ మార్తినేని ధర్మరావు,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు వైదిరావు, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీసామన్,జిల్లా మండల నాయకులు పల్లె కుమార్,రంగు రాములు,కౌన్సిలర్ కొలువుల శంకర్, మహేందర్, రూప్సి,అలిసేరి రవిబాబు,కస్తూరి పులేందర్,సురేష్,సుధాకర్,రవి,తిరుపతి రెడ్డి,రాజేష్,ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన రజక విద్యార్థులకు

# ప్రతిభ అవార్డులు ప్రదానోత్సవం

*వరంగల్ కలెక్టరేట్, మే 9, ప్రభాతవార్త:*

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన రజక విద్యార్థులకు ఉరజక ఉద్యోగుల సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డులు ప్రదానోత్సవం చేయడం జరుగుతుందని రజక ఉద్యోగుల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు ఉనుకుంట్ల పెద్దరాములు తెలిపారు. ఈ అవార్డుల ప్రదానోత్సవం కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో జి.పి.ఏ 9 కంటే ఎక్కువగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ అవార్డులో అందించడం జరుగుతుందని అందుకు ఈ నెల 20వ తేదీలోపు అర్హతగల విద్యార్థులు తమ ఫలితాల సంబంధించిన మార్కుల షాట్ మెమో, కులం, ఉమ్మడి వరంగల్‌కు చెందిన రెసిడెన్షియల్ ప్రూఫ్, ఆధార్, 2పాస్ ఫోటోలతో 8309450950, 9441454284 నంబరకు వాట్సాప్ ద్వారా పంపించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఈ నెల 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్పి గారు జిల్లా లోని పోలీస్ అధికారులు సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్లో వారిగా, క్రిటికల్, ఎల్లబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాల పోలింగ్ స్టేషన్లో తీసుకుంటున్నటువంటి భద్రత చర్యలు గురించి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పి కిరణ్ ఖరే గారు మాట్లాడుతూ యస్.హెచ్.ఒ లు తమ ఏరియాలో గల క్రిటికల్, మావో ప్రభావిత పోలింగ్ స్టేషన్ లను ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. పోలింగ్ డేకు ముందు రోజు 48 గంటలపాటు తమ తమ ఏరియాలో గల వైన్ షాప్స్, క్లోజ్ చేయించాలని, ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూపుకోవాలని అన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటు హక్కు లేని స్థానికేతరులు, ఎన్నికలు జరిగే నియోజకవర్గంలో ఉండడానికి వీలు లేదని, అందుకుగాను తమ ఏరియాలో గల లాడ్జిలను చెక్ చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణా జరుగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పి గారు అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నిరకాల వసతులు ఏర్పాటు చేయాలని ఎస్.హెచ్.ఒ లకు సిఐలకు సూచించారు ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే క్షణాలలో లోకల్ ఎస్పై, సెక్టోరల్ అధికారి, రూట్ మొబైల్ టీమ్‌లు అక్కడికి చెరుకొని సమస్యను పరిష్క రించగలగాలని అందుకు లోకల్ ఎస్పై, రూట్ మొబైల్ ఇంచార్జి, సెక్టోరల్ అధికారి కమ్యూనికేషన్‌లో ఉంటూ కోఆర్డినేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, మొబైల్ రూట్ ఇంచార్జిలు సంబంధిత రూట్ సెక్టొరల్ అధికారి కంటాక్ట్ మొబైల్ నంబరు తప్పనిసరిగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి సమస్య తలెత్తితే ఎస్సైలు, నియోజకవర్గం వారిగా ఉన్న పోలీస్ నోడల్ అధికారికి తెలియజేయాలని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గల పోలింగ్ కేంద్రాలకు స్పెషల్ పార్టీలు ఒకే చోట ఉండకుండా తమ రూట్‌లలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను అబ్జర్వ్ చేస్తు పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ మంది గుమికూడకుండా చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు వచ్చివెళ్ళే దారిని క్లియర్ గా ఉంచేలా చూసుకోవాలని తెలియజేశారు. ఓటర్లు ఎక్కువగా ఉండే పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, త్రాగునీటి సదుపాయం, ర్యాంప్ కూడా ఏర్పాటు చేయించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పి గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డిఎస్పిలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు

**ఐటిడిఏ డిప్యూటి డియంహెచ్ఓ క్రాంతికుమార్**

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*



ఏజెన్సీ కన్నాయిగూడెం మండలంలో ఐటిడిఎ డిప్యూటి డియంహెచ్ఓ డాక్టర్ కె క్రాంతికుమార్, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అభినవ్ గురు వారం ఆర్ఎంపి కేంద్రాలను తనిఖీ నిర్వ హించారు. లక్ష్మీపురం గ్రామ నికి చెందినా శ్రీనివాస్,నర్సింగరావు ఇద్దరు ఆర్ఎంపిలకు పరిమితికి మించి వైద్యం చెయ్యవద్దని నోటీసులు జారి చేసారు.అనంతరం ఆర్ఎంపి లను ఉద్యేసించి మాట్లాతూ పరిమితికి మించి వైద్యం చెయ్యవద్దని,అలాగే స్టిరాయిడ్లు, యాంటి బయాటిక్స్ ను ప్రజలకు విక్రయించరాదని హెచ్చరించారు. ఐవి,ఫ్లూయిడ్స్, యాంటిబయాటిక్స్ ఇంజెక్షన్స్ ప్రజలకు పెట్టవద్దని,ఆర్ఎంపిలు తమ పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోవద్దని హెచ్చరించారు. ఆర్ఎంపిలు ప్రభుత్వం,సూచనలను, హెచ్చరికలను పాటించకపోతే కఠిన చర్యలు తిసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ హెల్త్‌సెల్ సూపర్‌వైజర్ ఖలీల్,హెల్త్ అసిస్టెంట్ ఓం ప్రకాశ్, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**-నర్సంపేట ఎమ్మెల్యే**

**దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయ పౌరుని బాధ్యతని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. గురువారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అధ్యక్షతన భారత రాజ్యాంగ





పరిరక్షణ ప్రజా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,కోదండరామ్‌లు మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు పదేళ్లలో ఆర్థికంగా వెనుకబాటు తనానికి నెట్టివేశారన్నారు. మోడి కేసిఆర్ పాలనలో రూపాయలు కోటి రెండు లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కేవలం రూ68లక్షల కోట్లు అప్పులు అయితే పదేళ్ల మోడి పాలనలో రూపాయలు కోటి రెండు లక్షల అప్పులు అయ్యాయన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ పదేళ్లలో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను రూపాయలు 7లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. నూటికి 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడ్డారని మోడి విధానాల వల్ల వ్యవసాయ ఉత్పత్తులు పడిపోయి పరిశ్రమలు దివాళ తీశాయన్నారు. ప్రజలపై మోయలేని పన్నుల భారం వేయడం వల్ల కొనుగోలు శక్తి తగ్గిందన్నారు. మోడి దేశంలో 18మంది బడాబాబులకు 1350 లక్షల కోట్లు మాఫీ చేశాడన్నారు. దేశంలోని ప్రతి వ్యక్తి మీద రూపాయలు 2లక్షల 50వేల అప్పులు చేసి పెట్టాడన్నారు. 30 కోట్ల శ్రామికుల శక్తి మోడీ విధానాల వల్ల నిర్వీర్యంమైపోతుందన్నారు. ప్రపంచంలోనే పెద్దదైన మన భారతదేశం కనీసం నిత్యవసర వస్తువులైన ఉల్లిగడ్డను పండించుకోలేని స్థితిలో ఉందని పక్కనే ఉన్న పాకిస్తాన్ నుంచి దిగుమతి చేసుకుంటుందన్నారు. 1969 తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, అదేవిధంగా మలిదశ ఉద్యమాన్ని గమనించిన సోనియాగాంధీ తెలంగాణ అవసరమని భావించి ప్రత్యేక తెలంగాణను ప్రకటించిందన్నారు. ప్రస్తుతం రాజానయంగాన్ని కాపాడుకుంటేనే మన భవిష్యత్ బాగుంటుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడుతున్న ఇండియా కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయాల్సిన అవసరం మరింత ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం కంపెనీలకు లాభం చేసే విధానాలను అవలంభిస్తూ పేదలపై భారాలు మోపుతుందన్నారు. జీఎస్టీ వలన నిత్యవసర వస్తువులు కొనలేని పరిస్థితి ఉందన్నారు. రాజాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపి ఆలోచనను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలంటే ప్రత్యామ్నాయ పరిస్థితులను దేశ ప్రజలు ఎంచుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. ఈ సదస్సులో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగన్న, తెలంగాణ పిపుల్ జాయింట్ యాక్షన్‌కమిటీ నాయకులు మైస శ్రీనివాస్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం చైర్మన్ వెంకటనారాయణ, టిజెఎస్ నాయకులు షేక్ జావిద్, రాజేష్, సోమ రామ్మూర్తి, గుంటి రాంచందర్, సాంబరాతి మల్లేషం, ఎర్ర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*



ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ప్రజలకు అవగాహన పరిచారు. గురువారం స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఓటింగ్ శాతాన్ని పెంచే ఓటరు చైతన్య కార్యక్రమంపై నర్సంపేటలోని అంబేద్కర్, బస్టాండ్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ఎర్రబోయి రాజశేఖర్‌లు, యువజన సంఘాల నాయకులు ఆబోతు రాజు, నాగెల్లి సారంగం, కాసుల వెంకటాచారి, తదిరులు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను 100 శాతం ఓటింగ్ శాతాన్ని పెంచాలని తమ మనోగతాన్ని ఉద్ఘాటించారు. జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాల్లో కూడా ఓటింగ్ శాతాన్ని పెంచే చైతన్య కార్యక్రమాలు, ప్రలోభాలకు లొంగకుండా అందరు వంద శాతం ఓటు వేయాలని ఉదృతంగా ప్రతి ఒక్కరికి అర్ధమయ్యే విధంగా ప్రచారం చేశామని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బాధ్యత గుర్తుంచుకోవాలని ప్రజలకు కోరారు.

## బీసీ-ఏలో ముదిరాజ్‌లను చేర్చడం సరికాదు

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*

బీసీ–ఏలో ముదిరాజ్‌లను చేర్చడం సరికాదని బీసీ–ఏ పరిరక్షణ సమితి నర్సంపేట నియోజకవర్గ బాధ్యులు ప్రొఫెసర్ కోదండరామ్‌కి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఉద్యోగాలు స్తానికులకే లభించాలనే ఆలోచనతో నాటి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మనుగడలో లేని 27 బీసీ–ఏ ఉప కులాలను రాష్ట్ర జాబితా నుండి జీవో ఎంఎస్ 3, డీటీ 14–18–2014 ద్వారా తొలగించారు. నాటి నుండి నేటి వరకు ఆంధ్రపాలకులు కుట్రలతో, కోర్టులతో రాష్ట్ర జాబితాలోకి చొరబడటానికి సుప్రీం కోర్టు వరకి వెళ్లడం జరిగింది. నాటి ప్రభుత్వం వారికి అవకాశం ఇవ్వకపోవడం అభినందనీయమని నేటి నూతన ప్రభుత్వం కూడా వారికి అవకశం ఇవ్వరాదని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటునాననమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర బాధ్యులు డాక్టర్ బయ్య సాంబమూర్తి, నర్సంపేట డివిజన్ బీసీ ఏ కులాల అధ్యక్ష కార్యదర్శులు సాంబరాతి మల్లేషం, రజక, బయ్య నారాయణ, గంగపుత్ర, బీసీఏ కులాల ప్రతినిధులు షేర్ల శ్రీనివాస్, మహేంద్ర, ఒర్సు వెంకన్న, వడ్డెర ఐలోని, శ్రీనివాస రజక, జీల సాగర్, గంగపుత్ర, ఎర్రబోయిన రాజశేఖర్, గంగపుత్ర గుంటి సంజీవ, గంగపుత్ర అంకాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు మచ్చిక దేవేందర్ గౌడ్ తండ్రి సమ్మయ్య గౌడ్ దశ దిన కర్మ కార్యక్రమం బుధవారం జరిగింది. కీ.శే.సమ్మయ్య గౌడ్ చిత్ర పటానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమ్మయ్య గౌడ్ కుమారులు కుమారస్వామి గౌడ్, దేవేందర్ గౌడ్, లింగమూర్తి గౌడ్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, డా.గోపగాని కిరణ్ గౌడ్, మచ్చిక సంపత్ గౌడ్, తాళ్లపల్లి చేరాలు గౌడ్, బూర్గు రవీందర్ గౌడ్, నాళం విజయ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, రాజకుమార్ గౌడ్, వేముల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సర్వాపురం గ్రామంలో అనారోగ్యంతో శీలం ఆగమ్మ మృతి చెందడం జరిగింది. మృతి చెందిన శీలం ఆగమ్మ చిత్రపటానికి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కీ.శే.ఆగమ్మ కుమారులు బిజెపి కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్, వీరన్న గౌడ్, రాజు గౌడ్‌లను రమేష్ గౌడ్ పరామర్శించారు. మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మాచర్ల ఐలుమల్లు గౌడ్, గండి లింగయ్య గౌడ్, మచ్చిక రాజు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేషం గౌడ్, కొండి రాము గౌడ్, కొయ్యేటి సనత్ కుమార్ గౌడ్, బూర్గు కట్టయ్య గౌడ్, శోభన్ గౌడ్, మధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కార్యకర్తల హుషారు

*నెక్కొండ, మే 9, ప్రభాతవార్త*



నెక్కొండ మండలా నికి చెందిన వెంకటాపురం గంగదేవి తండా గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో వారిలో కొండపల్లి వెంకటేశ్వర్లు, సతీష్, ఐలయ్య, వీరస్వామి, రాజేంద్రప్రసాద్, యాకయ్య, శ్రీను ఐలయ్య, రవికుమార్, చరిత్ర రాజేష్, బాబు, నారాయణ, వెంకన్న, నరసయ్య, గంగాదేవి తండా నుండి మిర్చియా వెంకటరామ హరీష్, పర్తియ హరికృష్ణ, నరేష్, సుమన్, గణేష్, రాజు తదితరులు మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రంజిత్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు,నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను ఎన్నడు మరువలేము

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*

అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోమని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో గురువారం బీఎన్‌రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎన్‌రెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, మాజీ సర్పంచ్ మహ్మద్ హుస్సేన్, నాయకులు లాల్ మహ్మద్, చేరాలు, ఐలోని, చందర్‌రావు, సుధాకర్, గటిక మొగిళి, యాకుబ్, లాసాని బాబురావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సెక్టార్ అధికారులు పి.ఓలు, ఏ.పి.ఓలు సమన్వయంతో పని చేయాలి

**-అంబేద్కర్ క్రీడా మైదానంలో 30 కౌంటర్లతో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు**

**-ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ఉదయం 6 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలి**

**-జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

సెక్టార్ అధికారులు పి.ఓ.లు, ఏ.పి.ఓలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ విధులు నిర్వహించు సెక్టార్ అధికారుల, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సెక్టార్ అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మే 12వ తేదిన ఎన్నికల విధులలో ఉన్న పి.ఓ.లు, ఏ.పి.ఓలు, ఓ.పి.ఓలు ఇతర సిబ్బంది ఉదయం 6 గంటల వరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. నిర్దేశిత సమయానికి సిబ్బంది హాజరు కాకపోతే సెక్టార్ అధికారులదే బాధ్యత అని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహణకు 1268 మంది ఉద్యోగులతో పాటు అదనంగా 20 శాతం మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న పి.ఓలు, ఏ.పి.ఓలు, ఓ.పి.ఓలు హెల్ప్ డెస్క్ ద్వారా డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల వివరాలను తెలుసుకోవచ్చునని తెలిపారు. పి.ఓలో, ఏ.పి.ఓలు, ఓ.పి.ఓలు కేంద్రంలోకి రాగానే అటెండెన్స్ కౌంటర్ దగ్గర అటెండెన్స్ వేసుకొని కేటాయించిన సెక్టార్ దగ్గరికి వెళ్లాలని సూచించారు. సెక్టార్ల సమాచారం కొరకు ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని హెల్ప్ డెస్క్, అటెండెన్స్ కౌంటర్ల దగ్గర కంప్యూటర్లు ఏర్పాటు చేయాలన్నారు. రిజర్వుడు సిబ్బందికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది ఏదేని ఆరోగ్య సమస్యలు వచ్చిన నేపథ్యంలో ఫోన్ ద్వారా సంప్రదించాలని 317 పోలింగ్ కేంద్రాలకు గాను 395 పోలింగ్ సిబ్బంది బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో 30 సెక్టార్లకు గాను 30 కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది వారి సెక్టార్ వద్దకు వచ్చి మరోసారి సెక్టార్ అధికారి వద్ద అటెండెన్స్ పొందాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ రోజు వినియోగించవలసిన సామాగ్రిని సంబంధించిన ఒక బ్యాగ్ ను అందిస్తారని, అందులో 120 రకాల వస్తువులు ఉంటాయని వాటిని చెక్ లిస్ట్ తో సరిగా ఉన్నాయా లేదో చెక్ చేసుకోవాలని అన్నారు. పిఓలకు మాత్రమే ఈవీఎం మెషిన్లను అప్పగించాలని ఏపీఓలకు ఇతర వ్యక్తులకు ఈవిఎంలు ఇవ్వొద్దని, ఈవిఎంలు అప్పగించిన తర్వాత తప్పకుండా ధ్రువీకరిస్తూ సంతకం తీసుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రానికి కమిషన్‌లో కేటాయించిన మూడు బాలెట్ యూనిట్లు, ఒక సి.యు, ఒక వివి ప్యాట్ ను అందజేస్తారని అన్నారు. అనివార్య కారణాల వల్ల బి.యులు పనిచేయని ఎడల రిజర్వుడులో ఉన్న బి.యులు పనిచేయని ఎడల రిజర్వుడు లో ఉన్న బి.యులను కేటాయించి సీరియల్ నెంబర్ ను నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల విధులకు అదనంగా 200 మంది సిబ్బందిని కేటాయించడం జరిగిందని 1100 మంది ఓటర్ల కంటే ఎక్కువగా ఉండే పోలింగ్ కేంద్రాలకు రిజర్వులో ఉన్న వ్యక్తులను అందుబాటులో ఉంచాలని అన్నారు. పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి రూట్ మ్యాప్ ప్రకారం పోలింగ్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. సిబ్బంది పోలింగ్ కేంద్రం వీడి వెళ్లడానికి అవకాశం లేదని తప్పని సరిగా పోలింగ్ కేంద్రంలోనే ఉండాలన్నారు. ఎన్నికల సిబ్బందిని తరలించడానికి 90 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి వాహనానికి జిపిఆర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ బస్సుకు సెక్టార్ నంబర్ పోలింగ్ కేంద్రాల నెంబర్లను తెలిపే విధంగా 2 ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సులో అత్యవసర మందులు, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. మార్గంలో ఎక్కడైనా బస్సులు ఆగిపోతే తక్షణమే సెక్టార్ అధికారికి తెలియచేసి రిజర్వుడ్ లో ఉన్న మరోక్స్ బస్సును ఏర్పాటు చేయాలన్నారు. ఆదనంగా డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎన్నికల విధులలో సెక్టార్ అధికారులు పి.ఓ, ఏ.పి.ఓలను సమన్వయం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని అన్నారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను పటిష్ట బందోబస్తు నడుమ రిసెప్షన్ కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. మే 11 వ తేది సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల వద్ద పాటించవలసిన నియమాల గురించి డెమో ఏర్పాటు చేయడం జరుగుతుందని మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాల సెక్టార్ అధికారులు, సిబ్బంది హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, ఆర్డిఓ మంగీలాల్, సెక్టార్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# పగలు డంపింగ్ రాత్రి లోడింగ్...!

**-మైనింగ్ అధికారుల కనులు కప్పి యదేచ్ఛగా మహారాష్ట్రకు టిప్పర్లతో కంకర అక్రమ రవాణా...?**

*కాళేశ్వరం, మే 9, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం మెట్ పల్లి (కన్నెపల్లి) లోని ప్రైమరి పాఠశాల వద్ద ఖాళీ స్థలంలో మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి పగలు టిప్పర్లతో 40,20 ఎంఎం కంకర మరియు చిప్స్ డంపింగ్ చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళలో టిప్పర్ల ద్వారా మహారాష్ట్రక అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగం అంతా అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ సమీపంలో జరుగుతున్న సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని తెలంగాణ నుండి మహారాష్ట్రకు కంకర తరలించాలంటే రాయల్టీ చెల్లించి తీసుకెళ్లాలని నిబంధనలు ఉన్న వాటన్నింటిని పట్టించుకోకుండద సదరు వ్యక్తి యదేచ్ఛగా మైనింగ్ శాఖ అధికారుల కన్నులు కప్పి అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మహారాష్ట్రకు కంకర రవాణా చేస్తున్న సదరు వ్యక్తి పై సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కాగా ఈ విషయమై మైనింగ్ ఏడి రాజును చరవాణిలో సంప్రదించగ పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్నామని, వారికి ఎలాంటి అనుమతులు ఉన్నాయో తెలువదని 'ప్రభాతవార్త' కు తెలిపారు.

---

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

*భూపాలపల్లి రూరల్, మే 9, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం గుడాడుపల్లి గ్రామానికి చెందిన లాపాక కళ్యాణ్ బుధవారం రాత్రి అతని ద్విచక్ర వాహనంపై గుడాడుపల్లి నుండి చెల్పూరుకు వెళ్తుండగా మార్గమధ్యలో కొంపెల్లి గ్రామంలో అతడు ప్రయాణిస్తున్న బైకు అదుపుతప్పి తనకు తానే కిందపడి మృతి చెందాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

# శిక్షణార్ధులకు ప్రమాణ పత్రాల వితరణ

*భూపాలపల్లి, మే09, ప్రభాతవార్త*

సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో జాతే బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన శిక్షణార్ధులకు గురువారం కృష్ణాకాలనీ సేవా భవన్‌లో ప్రమాణ పత్రాల వితరణ కార్యక్రమం డీవైపీఎం బి శ్యాంప్రసాద్ ఆద్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కే శివరామ ప్రసాద్, కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ మల్లిక్ ఉత్తమ్ కుమార్, సేవా కార్యదర్శి జి లక్ష్మి, సభ్యురాలు అరుణ, కవిత పాల్గొన్నారు.



---



జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# శ్రీధర్‌బాబు స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు

**-జాతీయ సేవ రత్న అవార్డు గ్రహీత లకావత్ సవేందర్**

*మల్హర్‌రావు, మే 9, ప్రభాతవార్త*



మండలంలోని వల్లంకుంట గ్రామానికి చెందిన లాకవత్ సవేందర్ కు ఇటీవల జాతీయ సేవా రత్న అవార్డు (ఎస్టి విభాగము సంత్ సేవలాల్ మహారాజ్) ప్రకటించడంతో బుధవారం రాష్ట్ర పరిశ్రమల, ఐటి మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సవేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సవేందర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడటం యువత బాధ్యత అని.. తమ ప్రియతమ నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎప్పుడూ చెబుతూ ఉండేవారని, శ్రీధర్‌బాబు, శ్రీను బాబు స్ఫూర్తితోనే కాంగ్రెస్ పార్టీ పక్షాన, కరోనా టైంలో మాస్కులు, నిత్యవసర వస్తువులు, నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణి, ఆర్థిక సాయం, ఆరోగ్య వసతి తోడ్పాటు, యువతను క్రీడలలో ప్రోత్సహించడం, క్రికెట్ వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణి, మహనీయుల కార్యక్రమాలలో సేవ చేయడం నా అదృష్టంగా బావిస్తున్నానని తెలిపారు. అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన సవేందర్ మున్ముందు రెట్టింపు ఉత్సాహంతో, ప్రజల అండదండలతో సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

# మందకృష్ణ మాదిగ పై విమర్శలు మానుకోవాలి

**-మాదిగల ఆత్మగౌరవం మందకృష్ణ మాదిగ**

**-ఎమ్మార్పిఎస్ మండలాధ్యక్షుడు కేసారం నరేష్**

*మల్హర్‌రావు, మే 9, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు మెప్పుకోసం ఆయన అనుచరుడు అజ్మీర జంపయ్య మాదిగ జాతి కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్న, మాదిగల ఆత్మగౌరవం మందకృష్ణ మాదిగపై దుష్ప్రచారం చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఎమ్మార్పిఎస్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేసారం నరేష్ తెలిపారు. మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటంతో వర్గీకరణ జరిగితే మాదిగ జాతికి 1000 సంవత్సరాల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అలాంటి నాయకున్ని మరియు మాదిగ జాతిని కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా మాదిగల పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి రిజర్వుడు స్థానాలు మూడు వరంగల్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, స్థానాలలో ఒక్క మాదిగ జాతి నాయకునికి కూడా కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇవ్వలేదు ఇవ్వకుండా మోసం చేసింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంథని సమ్మయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు మాదిగ, కుమార మాదిగ, శేషి, అరుణ్, అభి, హేమంతు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ సామాగ్రి పంపిణికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన ఏర్పాట్లు

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పోలింగ్ సామాగ్రి పంపిణికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ మెటీరియల్ పంపిణి కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ ఇక్కడి నుండి మెటీరియల్ సరఫరా చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. మెటీరియల్ పంపిణికి సెక్టార్ అధికారులను నియమించామని అన్నారు. మొత్తం 30 సెక్టార్లుగా విభజించి మెటీరియల్ పంపిణి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో జరుగనున్న పోలింగ్ ప్రక్రియలో ఒక్కో పోలింగ్ బూతుకు ఒక పీఒ, ఎపిఓ, ఇద్దరు ఓపిఓలను నియమించామని, అదనంగా రిజర్వ్ సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. 13వ తేదిన సిబ్బందికి ఎన్నికల సామాగ్రి సరఫరా సందర్భంగా స్టేడియంలో టెంట్స్, కూలర్స్ ఏర్పాటుతో పాటు సిబ్బంది కౌంటర్లు గుర్తించడానికి వీలుగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంపిణి కేంద్రంలో సురక్షిత మంచినీరు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఇబ్బందులకు గురికాకుండా అత్యవసర చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.



నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలో భాగంగా గ్రౌండ్ దగ్గరలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలను అందుబాటులో ఉంచాలని, వర్షం కురిస్తే ఎన్నికల సిబ్బందిని అక్కడికి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గ్రౌండ్ లో విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు ప్రత్యాన్మయంగా జనరేటర్ సిద్దంగా ఉంచాలని సింగరేణి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్, మునిసిపల్, రెవిన్యూ, సింగరేణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులల్లో సి సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి

**-లింగ నిర్దారణ పరీక్షల నిర్వహణ చట్టరీత్యా నేరం..**
**-యంటిపి (మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ) అర్హత కలిగి రిజిస్టర్ చేసిన తదుపరి అయిన వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే చేయాలి...**
**-ప్రైవేట్ హాస్పిటల్స్ అన్ని రిజిస్టర్ అయి ఉండాలి..**
**-ఆయుష్మాన్ భారత్ పోర్టల్లో ప్రతి ఒక్క హాస్పిటల్ నమోదయి ఉండాలి. జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్**
**-ప్రభుత్వ ఆదేశాలనుసారం హెచ్ఎమ్ఐఎస్ రిపోర్టును ప్రతి నెల నమోదు చేయాలి...**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రైవేటు ఆసుపత్రుల్లో సి సెక్షన్లు తగ్గించాలని, సాధారణ కాన్పుటు జరిపించాలని ప్రతినెల సి సెక్షన్ ఆడిట్ రిపోర్ట్స్ అందజేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అన్ని ప్రవేట్ ఆస్పత్రుల యాజమాన్యం మరియు డాటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ఎంటిపి, గర్భసంచి తొలగించిన వారి వివరములు ప్రతి నెల ఆఫీసులో ఇవ్వాలని తెలిపారు. లింగ నిర్దారణ పరీక్షలు చేయడం చట్ట రీత్యా నేరమని, ఎవరైనా ఉల్లంఘన చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఎలాంటి ఆసుపత్రులు గాని క్లినిక్స్ కానీ నిర్వహించకూడదని,



అలాంటి వారికి పదివేల నుండి రెండు లక్షల వరకు జరినామా విధించబడుతుందని, అలాగే చట్టపరమైన కేసులు నమోదు చేయబడ తాయని అన్నారు. ప్రతి హాస్పిటల్ ఫైర్, పొల్యూషన్, బయో మెడికల్ వేస్టేజ్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలని హాస్పిటల్ చార్జెస్ లిస్ట్, కన్సల్టేన్సీ డాక్టర్స్ లిస్ట్ ప్రదర్శించాలని, సర్టిఫికెట్ రెన్యూవల్ కొరకై మూడు నెలల ముందే దరఖాస్తు చేయించాలని తెలిపారు. ఆయుష్మాన్ భారత పోర్టల్లో విధిగా అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు నమోదు చేయించుకోవాలని, ప్రతి నెల హెచ్ఎమ్ఐఎస్ పోర్టల్ లో ప్రసవాలు, అబార్షన్లు ఇన్పేషెంట్స్ అవుట్ పేషెంట్స్ జాబితా, వారికి ఉన్నటువంటి జబ్బులు తాలుకా వివరాలు తప్పనిసరిగా నమోదులు చేయాలని తెలిపారు. ప్రతి నెల ప్రసవాలు, గర్భిణీల వివరాలను హెచ్ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ఇస్తున్నటువంటి సర్వీసెస్ ని గవర్నమెంట్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. డెంగ్యూ జ్వరం నిర్దారణ ఎలీషా టెస్ట్ ద్వారా చేయాలని, రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తుల వివరాలు హెచ్ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పిఓఎంపీహెచ్ డాక్టర్ శ్రీదేవి, పిఓ డాక్టర్ ఉమాదేవి, మాస్ మీడియా అధికారి కే. శ్రీదేవి, డిడిఎం మధు, ప్రభాకర్, మరియు ప్రైవేట్ ఆసుపత్రుల యజమాన్యం, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.


# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ జీపీఏ సాధించడం అభినందనీయం

## -కలెక్టర్ సిక్తాపట్నాయక్

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

జిల్లాకు చెందిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించడం అభినందనీయమని హనుమకొండ కలెక్టర్ సిక్తాప్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో మహాత్మజ్యోతిబాపూలే గురుకుల, ప్రభుత్వ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ, గిరిజన, మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన ఇరవై మంది విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించగా వారిని శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాని ఉత్తమంగా నిలిపారని





పేర్కొన్నారు. ఫలితాలు సాధించడానిక తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు కష్టపడితే ఈ మేలు రాయిని సాధించగలిగారని పేర్కొన్నారు. పాఠశాలల్లో ప్రణాళిక బద్దంగా ఉపాధ్యాయులు డిసెంబర్ నెల నుండి ప్రత్యేక తరగతులను నిర్వహించి ఈ ఫలితాలను సాధించగలిగారని అన్నారు. ఈ ఫలితాలు విద్యార్థుల జీవితాల్లో మైలురాయిగా నిలుస్తాయని అన్నారు. ఈ ఫలితాల్లో ఉనననత చదువులకు జీవితంలో స్థిరపడేందుకు ఉపయో పడుతాయని పేర్కొన్నారు. ఈ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులకు కలెక్టర్ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్హై, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్లు, ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన

## -జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,మే9,ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లను గురువారం జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్ పరిశీలించారు. స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఎన్నికల నిర్వహణలో భాగంగా మహబూబాబాద్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్, ఏడు నియోజకవర్గాల ఈవియం, స్ట్రాంగ్ రూంల పర్యవేక్షణ ఏర్పాట్లను జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి పర్యవేక్షించారు. స్ట్రాంగ్ రూం, సిసి కెమెరాల పనితీరు, వాహనాల పార్కింగ్ తదితర విషయాలను సంబందిత నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల పకడ్బందీగా ఉండాలని ప్రస్తుత వాతావరణ మార్పులు ఏ విధంగా ఉన్నా అందుకు అనుకూలంగా ఉండాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డివో అలివేలు, జెడ్పీసీఈవో నర్మద, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిపిఓ డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, ఫిషరిస్ ఏడి సత్య నాగమణి, డిసిఓ, ఈఈ, ఐడిసి, డిఈలు, ఏఈలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ అంతర్జాతీయ తలసేమియా దినోతనసవం సందర్భంగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో రెడ్‌క్రాస్ పాలకవరనగ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్‌రెడ్డి రెడ్‌క్రాస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ పాలకవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేఇ అనంతరం ఫౌండర్ జీన్ హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డా.విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ వ్యవస్థాకులు జీన్ హెన్రీ డ్యూనంట్ జన్మదినాన్ని పుర్కరించుకొని ప్రతి సంవత్సరం మే 8న ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైరనమన్ డా.పి.విజయ్‌చందర్‌రెడినడ, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.విశ్రీనివాసరావు, జిల్లా పాలకవరనగ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డా.యం.శేషుయాదవ్, డా.సిహెచ్ సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్

*భూపాలపల్లి రూరల్, మే 9, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యాలయంలో గురువారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారితి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చేస్తున్న కార్యకలాపాలను ఎస్పి గారికి వివరించారు. అనంతరం ఎస్పి కిరణ్ ఖరే జయశంకర్ ఫౌండేషన్ సభ్యులను వారు నిర్వహించే కార్యక్రమాలకు సహకరిస్తున్న అందరిని జిల్లా ఎస్పి అభినందించారు. ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబ రాతి పోషన్న, ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ కొత్తపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



## వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బచ్చన్నపేట, మే 9 (ప్రభాతవార్త) :




వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ ఆముదాల భూపాల్‌రెడ్డి, నూకల నర్సిరెడినడ, నూకల రమేష్‌రెడ్డి సమక్షంలో గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా చల్లటి నీరు, మజ్జిగ, నిమ్మరసం అందించారు. అనంతరం ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ వేసవి కాలం తగ్గేంత వరకు నిర్విరామంగా ప్రతీరోజు పరిశుభ్రమైన చల్లటి నీటిని అందిస్తామని తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు గణేష్, గ్రామ పెద్దలు, ప్రజలు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

దేవరుప్పుల, మే 9 (ప్రభాతవార్త) :



దేవరుపునపల మండలం సీతారాంపురం గ్రామ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల అలకుంట్ల ప్రవీన్‌కుమారుడు గత కొద్దికాలంగా క్యాన్సర్ బారిన పడి ఇటీవలే ఆస్పత్రి నుంచి చిన్నారుడిని ఇంటికి తీసుకరాగా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి బాలుడిని చూసి పరామర్శించారు. ఈసందర్భంగా ప్రవీణ్‌కు మనోధైర్యాన్ని నింపి అండగా ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, రెడ్డిరాజుల రమేష్, సురేష్‌బాబు, ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలో పలువురి చేరిక

బచ్చన్నపేట, మే 9 (ప్రభాతవార్త) :

మండలంలోని కొన్నె, దబ్బగుంటపల్లి, ఆలీంపూర్ గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆలీంపూర్ ఎంపీటీసీ మసూద్, కొన్నె మాజీ సర్పంచ్ వేముల వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొన్నె గ్రామం నుంచి వంచ కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాస్‌గౌడ్, ఉప్పల లింగారెడ్డి, బడేకోల్ బాపురెడ్డి, కర్రె చంద్రయ్య, కర్రె నర్సయ్య, మల్ల ఐలయ్య, దబగుంటపల్లి నుంచి కందుల నర్సింహులు, ఇజ్రాయిల్, ఆలీంపూర్ నుంచి ఎలికట్ట శ్రీరాములు, యాదగిరి, అంజయ్య, కుమారస్వామి, జయరాములు, సత్తయ్య, బండికమలమ్మ, యాదగిరి, పోషయ్య, బాబు, యాదగిరి, దూలసత్తయ్యతోపాటు, గ్రామశాఖ అధ్యక్షుడు గుత్తి సిద్దిరాములు, మాజీసర్పంచ్ ఆనందం, కొప్పురపు రమేష్‌రెడ్డి, రాజేష్, సందీప్ తదితరులు ఉన్నారు.



## బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడి మృతిపట్ల నివాళులు

దేవరుప్పుల, మే 9 (ప్రభాతవార్త) :



దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికిచెందిన బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు రేషపెల్లి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఈసందర్భంగా కడవెండి బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ నర్సయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో దుబ్బాక రత్నాకర్‌రెడినడ, ఎండి.మజార్‌పాషా, సుడిగెల హనుమంతు, మైనాల బక్కాజీ, మునగాల లక్ష్మీనారాయణ, కాశబోయిన నగేష్, ఏరువ రైఫిల్‌రెడ్డి, పెద్ది రవీందర్, పంతం సోమయ్య, పెద్ది సత్యనారాయణ, దుబ్బాక యాదయ్య, పెద్ది వెంకన్న, ఉడుత రాజకుమార్, దరగాని రాములు తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

తొర్రూరు,మే 09,(ప్రభాతవార్త)




గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు వేదికైనా మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది.గురువారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు,అధికారులు గైర్హాజరయ్యారు.పలువురు ఆలస్యంగా హాజరయ్యారు.ఎంపీటీసీలు సమావేశంపై ఆసక్తి చూపకపోగా కేవలం సంతకాలకే పరిమితమయ్యారు.వివిధ శాఖలపై నివేదికలు సమర్పించేందుకు సంబంధిత అధికారులు గైర్హాజరయ్యారు.సమస్యలను లేవనెత్తి పరిష్కారించు కోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది.ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు గైర్హాజరయ్యారు.దీంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి.ప్రజాసమస్యలపై చర్చించేందుకు కూడా సమావేశాలకు రాకపోవడం ఏమిటోనని హాజరైన తోటి ప్రజా ప్రతినిధులు,అధికారులు చర్చించుకున్నారు.మండల సర్వసభ్య సమావేశంపై ప్రజాప్రతినిధులకు అధికారులు సకాలంలో సమాచారం అందించలేదని,వారంలో తిరిగి సర్వసభ్య సమావేశం నిర్వహించాలని వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి డిమాండ్ చేశారు.గతంలో జరిగిన పనులపై సమీక్ష నిర్వహించి సమావేశాన్ని ముగించారు.హాజరు కాని అధికారులపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఎంపీడీవో సిలార్ సాహెబ్ తెలిపారు.సర్పంచుల పదవీకాలం ముగిసినందున ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు పారిశుద్ధ్యం త్రాగునీరు వీధి దీపాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్,ఎంపీటీసీలు దొనుక ఉప్పలయ్య,ముద్దం విక్రమ్ రెడ్డి,ధర్మారపు కిరణ్,పల్లె దేవమ్మ,కుంభం సుకన్య రెడ్డి,కోఆప్షన్ సభ్యుడు అంకూస్,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## డీహెచ్‌టీటీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, మే 9 (ప్రభాతవార్త) :

హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ (డీహెచ్‌టీటీ) డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కొరకు అర్హత గల అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని జనగామ చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు పి.చౌడేశ్వరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని వేంకటగిరిలో శ్రీప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ నందు 53సీట్లు, తమిళనాడులోని సేలం నందు 12సీట్లకు, కర్ణాటకలోని గదగ్ నందు నాలుగు సీట్లకు మూడు సంవత్సరాల హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ (డీహెచ్‌టీటీ) డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కోసం 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని తెలిపారు. అదేవిధంగా మూడు సంవత్సరాల డీహెచ్‌టీటీ కోర్సు నందు లేటరల్ ప్రవేశం కోసం ఇంటర్మీడియట్ ఎంపీసీ, ఇంటర్మీడియట్ ఒకేషనల్ (టెక్స్‌టైల్), ఐటీఐ రెండుసంవత్సరాలు కోర్సు నందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా డీహెచ్‌టీటీ రెండవ సంవత్సరంలోకి ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయన్నారు. ఇతర వివరాలకు దరఖాస్తు పొందేందుకుగాను 9399936872 సెల్‌నెంబర్ లేదా వెబ్‌సైట్‌లో చూడగలరని తెలిపారు.

## పాలీసెట్ దరఖాస్తుకు ఈనెల 20వరకు గడువు పెంపు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలీసెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు గడువును పొడిగించినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. పాలీసెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు రూ.300 అపరాధ రుసుముతో ఈనెల 20వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాగా, పాలిసెట్ ప్రవేశ పరీక్షను ఈనెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బసవ జయంతిని విజయవంతం చేయండి

దేవరుప్పుల, మే 9 (ప్రభాతవార్త) :



పాలకుర్తి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం పరిసరాలలోని సోమనాథ స్మృతివనంలో సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో నేడు(శుక్రవారం) జరిగే 891వ బసవ జయంతిని విజయవంతం చేయాలని సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ పిలుపునిచ్చారు అధిక సంఖ్యలో హాజరై బసవేశ్వరుడికి నీరాజనం పలకాలని ఆయన కోరారు.

## వీవర్స్ సెల్ మండల అధ్యక్షుడిగా నల్ల యాదగిరి

దేవరుప్పుల, మే 9 (ప్రభాతవార్త) :



కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వీవర్స్ సెల్ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ చేతులమీదుగా దేవరుప్పుల మండలకాంగ్రెస్‌పార్టీ వీవర్స్ సెల్ అధ్యక్షుడుగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్ల యాదగిరికి గురువారం నియామక పత్రంను జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షుడు సామల పరమేశ్వర్ అందచేశారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి, ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో ఉన్న పద్మశాలి కులస్తుల సమస్యలు తెలుసుకుని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పేర్కొన్నాడు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందుల భాస్కర్, కాముని శ్రీనివాస్, గుమ్మడవెల్లి శ్రీను, రచ్చ నర్సింహులు, చిలువేరు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# క్యూ ఆర్ కోడ్ తో ఓపి రిజిస్ట్రేషన్

**-సూపరింటెండెంట్ డాక్టర్ జిడి తిరుపతి**

చిట్యాల, మే 9, ప్రభాతవార్త

ఓపి రిజిస్ట్రేషన్ సేవల కోసం వరుసలో నిలబడే అవసరం లేకుండా క్యూ ఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించుకొని ఓపి సేవలు పొందవచ్చునని సివిల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జిడి తిరుపతి అన్నారు. గురువారం ప్రభుత్వ హాస్పిటల్లో క్యూఆర్ కోడర్ తో ఓపి సేవల రిజిస్ట్రేషన్ విధానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఇప్పటివరకు వరుసలో నిలబడి ఓపి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు కంప్యూటర్లో వివరాలను నమోదు చేసుకొని ఓపి స్లిప్ ఇవ్వడానికి కొంత సమయం పట్టేదని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన క్యూఆర్‌కోడ్ వద్ద చరవాణిలో స్కాన్



చేసిన తరువాత రిజిస్ట్రేషన్‌లో టోకెన్ సంఖ్య వస్తుందని దీన్ని రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద చెబితే వెంటనే ఓపి స్లిప్ అందజేస్తారని తెలిపారు. తద్వారా సమయం ఆదా అవుతుందని వరుసలో నిలబడే అవసరం ఉండదని ఆయ తెలిపారు. చరవాణిలో అభా యాప్ ను ప్లే స్టోర్ నుండి డైన్‌లోడ్ చేసుకొని క్యూఆర్ కోడ్ ను ఫోన్ కెమెరా లేదా అభా యాప్ లో స్కాన్ చేయాలి మీ సమాచారాన్ని నమోదు చేసి షేర్ చేయాలి అని చెప్పారు. ఇది రిజిస్ట్రేషన్ కౌంటర్ కు చేరగానే టోకెన్ నెంబర్ వస్తుంది మీ టోకెన్ నెంబర్ ప్రకారం రిజిస్ట్రేషన్ కౌంటర్లో ఓపి స్లిప్పు లేదా కార్డును సులభంగా పొందవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ ఎల్‌ప్పి విజయ కుమారి జూనియర్ అసిస్టెంట్ రమేష్, ఎఫ్.ఎం.ఎస్ సపోర్ట్ ఇంజనీర్ ఈహెచ్‌ఎంఐఎస్ పల్లకొండ శ్రీకాంత్ స్టాఫ్ నర్స్‌లు స్రవంతి ఉదయశ్రీ అనిత సూపర్వైజర్ పోతుగంటి కళ్యాణ్ ల్యాబ్ టెక్నీషియన్ మహేందర్ డాటా ఎంట్రి ఆపరేటర్ జూలూరి సాయి శ్రీనాథ్ సిబ్బంది ఆరేపల్లి శశి కుమార్ ఉప్పుల కిరణ్ పాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ద్విచక్ర వాహనం నుండి పడి వ్యక్తి మృతి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని చింతలపల్లి గ్రామ శివారులో ఉన్న రోడ్డు పక్కన ఉన్న మోరీని ఢీకొని మృతి చెందిన సంగటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారము.. ద్విచక్ర వాహనంపై నుండి పడి ఒకరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.



వివరాలోకి వెళితే ఎస్సై గోదారి రాజకుమార్ కథనం మేరకు భూపాల్ పల్లి జిల్లా కేంద్రంకు చెందిన ఒగ్గ కళాకారుడు సతీష్(32), తన బంధువైన దామర గ్రామానికి చెందిన కంప నాగరాజు ఇంటికి వచ్చారు. భోజనం అనంతరం హైవే రోడ్‌లో ఎల్కతుర్తి నుండి దామరకు వెళుతున్న క్రమంలో చింతలపల్లిలోని మోరీకి ద్విచక్రం గుద్దుకొని తీవ్ర గాయాలు కాగా వారిని 108 వాహనం ద్వారా, ఎంజిఎంకి తరలించగా సతీష్ అనే వ్యక్తి పరిస్థితి విషమించి అక్కడికక్కడే మృతి చెందినట్లు 108 సిబ్బంది తెలిపారు. నాగరాజు పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోదా రాజకుమార్ తెలిపారు. స్థితిగతులను స్థానిక ఎంజాయింపు తరలించి పరిస్థితులను తెలుసుకుంటున్నారు.

## సీఎంపీఎఫ్ త్రైపాక్షిక సమావేశం

భూపాలపల్లి, మే09, ప్రభాతవార్త




భూపాలపల్లి పట్టణంలోని జీఎం కార్యాలయం ఆవరణలో సీఎంపీఎఫ్ త్రైపాక్షిక సమావేశం, పెన్షన్ అధాలత్ కార్యక్రమం ఏరియా ఇంచార్జీ జనరల్ మేనేజర్ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంపీఎఫ్ రీజినల్ కమీషనర్ హరి పచౌరీ, వారి బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా హరి పచౌరి మాట్లాడుతూ కార్మికులు పదవి విరమణ ద్వారా సీఎంపీఎఫ్ ద్వారా దిగిపోయిన కార్మికులకు ఆన్‌లైన్‌లో సీ కారేర్ పోర్టల్‌తో సీఎంపీఎఫ్, పెన్షన్‌ను త్వరితగతిన సెటిల్‌మెంట్ చేసి ఉద్యోగి ఖాతాలో ప్రథమ విధిగా జమ చేయించే విధంగా కృషి చేయాలని తెలియజేయటం జరిగింది. ఏమైనా తప్పులు దొర్లినట్లయితే సరిచేసుకోవటం జరుగుతుందన్నారు. ఇకపై నుండి ఉద్యోగులు సీఎంపీఎఫ్ వివరణ కోసం చిట్టీల కోసం ఎదురుచూడాల్సిన పనిలేదని, ఇందుకోసం ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, కేర్స్ ప్రతినిధి సీతారామారావు, యూనియన్ నాయకులు ఎం విజేందర్, జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేయూవిద్యార్థి జేఏసీ నేత నామినేషన్

యూనివర్సిటీ కేయూ, మే 9 ప్రభాతవార్త :



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుడు, కేయూ విద్యార్థి జేఏసీ నేత గుగులోతు రాజునాయక్ ఎమ్మెల్సీ గా పోటీ చేయడానికి నల్గొండలో గురువారం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పరిరక్షణకొరకు తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంక్షేమం అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి యువకుల, నిరుద్యోగుల సమస్యలపై చట్టసభల్లో గళం వినిపించడానికి వారిపక్షాన నిలబడి సమస్యలపరిష్కారం కోసం ప్రధాన ఎజెండాగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు రాజునాయక్ గుగులోతు తెలిపారు. గత పదేళ్లగా విద్యార్థి, నిరుద్యోగుల పక్షాన అనేకపోరాటాలు నిర్వహించి వారి సమస్యలపట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా మీ ముందుకు వసునతన్నానని, ఒక ప్రశ్నించే బలమైన గొంతుకను చట్టసభల్లో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేతగా గ్రాడ్యుయేట్స్ అందరూ తనను ఆదరించాలని విజ్ఞప్తిచేశారు. నామినేషన్‌కు మద్దతుగా టీజేవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, తెలంగాణ ఉద్యమకారుడు కేయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు విజయ్‌ఖన్నా, ములుగు జిల్లా జేఏసీ కన్వీనర్ అశోక్ పోరిక, యూనివర్శిటీ విద్యార్థి నేత వెంకట్ భూక్య పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డకు డాక్టరేట్

మరిపెడ,మే9,ప్రభాతవార్త



కష్టపడితే ఎంతటి దానినైనా సాధించవచ్చని నిరూపించాడు ఓ గిరిజన బిడ్డ. వివరాల్లోకి వెళితే మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని బొత్తలతండాకు చెందిన బోడ శ్రీనివాస్ డాక్టరేట్ సాధించాడు. కాకతీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ బి.వెంకట్రాంరెడ్డి పర్యవేక్షణలో స్కేల్డ్ క్వాంటం మెకానికల్ అప్రోచింగ్ డిఎఫ్టి ఫర్ స్పెక్ట్రోస్కోపిక్ స్టడి ఆన్ వైబ్రేషనల్ అనాలసిస్ అండ్ మాల్యులర్ క్యారెక్టరిస్టిక్స్ ఆఫ్ సం మిథైల్రిమిడిన్స్ హాలో జనేటెడ్ మిథైల్ అండ్ మెథాక్సి బెంజోయిక్ ఆసిడ్ అనే అంశం మీద బోడ శ్రీనివాస్‌కు డాక్టరేట్ వరించింది. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## విద్యుత్‌ఘాతంతో ఎడ్లు మృతి

కేసముద్రంరూరల్,మే9,ప్రభాతవార్త

విద్యుత్‌ఘాతంతో రెండు దుక్కిటెడ్లు మృతిచెందిన సంఘటన మండలంలోని మర్రితండాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని మర్రితండాకు చెందిన వాంకుడోతు శ్రీను, సతీష్‌లకు చెందిన రెండు దుక్కిటెడ్లు మేతకు వెళ్లగా అంతకు ముందురోజు కురిసిన గాలి



వానకు తెగి పడగా దుక్కిటెడ్లు ప్రమాదవశాత్తు అట్టి తీగెలకు తగిలి అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. వాటి విలువ సుమారు లక్షకు పైగా ఉంటుందని బాధితులు తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి

మరిపెడ,మే9,ప్రభాతవార్త



వడదెబ్బతో ఓ మహిళ మృతిచెందిన సంఘటన మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వాడపల్లి వెంకటమ్మ(55) వృత్తిరిత్యా ప్లాస్టిక్ పేపర్లు, అట్టాలు వేరుకొని జీవనం సాగించేవారు. ఈ క్రమంలోనే బుధవారం పేపర్లు వేరుకోవడానికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకుంది. కొంతసమయం తర్వాత నాకెలాగో ఉంది అనడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన 108వాహనంలో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో రాత్రి మృతిచెందింది. మృతురాలికి భర్త, కుమార్తె ఉంది. భర్త వాడపల్లి చిన్న రిక్షా నడుపుతూ ఉండేవాడు. వీరు కడుపేదవారు కావడంతో వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని ఇందిరానగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

## ఫార్మసీ విభాగంలో నరేష్‌కు డాక్టరేట్


యూనివర్సిటీ కేయూ, మే 9 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగంలో బోనగాని నరేష్‌కు డాక్టరేట్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి ప్రకటించారు. డాక్టర్ నరేష్ "కెమికల్ అండ్ ఫార్మకోలాజికల్ ఎవలుషన్ ఆఫ్ పారోటోయిడ్ గ్లాండ్యులర్ ఏమినేషన్స్ ఫ్రమ్ ఇండియాన్ టోడ్ (బుఫో మెలనోస్టిక్టస్)" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య ఎన్.ప్రసాద్ పర్యవేక్షణలో డాక్టరేట్ పూర్తిచేశారు. నిరుపేద కుటుంబంలో కరీమబాద్ వరంగల్‌లో జన్మించిన నరేష్ అంగవైకల్యంతో ఎన్నో వ్యయ ప్రయసాలను అధిగమించి ఉన్నత చదువులు పూర్తి చేసుకుని తల్లిదండ్రుల కోరికను నెరవేర్చినాడు. డాక్టర్ నరేష్‌ను పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## నామినేషన్ దాఖలు చేసిన మేకల కేదారి యాదవ్

కాజీపేట, ప్రభాతవార్త :



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం బీజేపీ నాయకుడు మేకల కేదారి యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మేకల కేదారి యాదవ్ మాట్లాడుతూ..ఎమ్మెల్సీ టిక్కెట్‌ను బీసీ నాయకుడిగా తనకు కేటాయించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నల్గొండలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు నామినేషన్ ధరఖాస్తు ఫారాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బుట్టి శ్యాంయాదవ్, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు లో ఘనంగా ముగిసిన బీరన్న ఉత్సవాలు

### బోనాలు సమర్పించి, పట్నం వేసిన భక్తులు
### చివరి రోజు అగ్ని గుండాలు దాటిన భక్తులు
### బీరన్న దేవుడి ఉత్సవాలకు దాతల సహకారం
### కృతజ్ఞతలు తెలిపిన్ల ఉత్సవ కమిటీ పెద్దలు

*ములుగు, మే 9, ప్రభాతవార్త :*

యాదవుల ఇలవేల్పు బీరన్న ఉత్సవాలు చివరి రోజు గురువారం ముగిశాయి. గత వారం రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో యాదవులు, బీరన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ములుగు లోని పత్తిపల్లి రోడ్డులో గల బీరన్న ఆలయంలో బోనాలు సమర్పించి, పట్నం వేసి ఇలవేల్పులను కొలిచారు. ఒగ్గు, బీరన్న పూజారులు, యాదవ కుల పెద్దలు, భక్తులకు బండారి (పసుపు) అందజేశారు. కుటుంబ సభ్యులు, బందువుల సమేతంగా వచ్చిన భక్తులతో వారం రోజులుగా ములుగు పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. మొదటి రోజున గ్రామదేవతలకు నీల్లారగించి పాలు, నెయి పోయడంతో మొదలైన ఉత్సవాలు చంద్రబలి, గంగబోనం, ఎదురుబోనం, లింగాలు చెరువు నుంచి తీయడం, తల్లిబోనం, లగ్గంబోనం, గావుపట్టడం, లగ్గం పట్నం, మందగావు, ప్రతి ఇంటి నుండి బోనం స్వామి వారికి సమర్పించడం, సందుబోనం, నాగెల్లి పట్నం, మహంకాళి, కామరాతి, బీరన్న, భోగన్న వేషాలు, అగ్నిగుండాలు దాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజైన గురువారం గొర్లకు బాసింగాలు కట్టి యాదవుల సాంప్రదాయం ప్రకారం పలకకొట్టే కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఉత్సవాలు పూర్తయ్యాయి. జిల్లా కేంద్రంలో జరిగిన బీరన్న ఉత్సవాల్లో యాదవులు వారి కుటుంబ సభ్యులు, ఆడబిడ్డలను పిలుచుకొని కొత్త బట్టలు పెట్టారు. నాలుగు రోజుల పాటు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ములుగు లో బీరన్న ఆలయానికి గుడి నిర్వహించడంతో పాటు మళ్లీ ఐదేళ్లకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఉత్సవాలకు దాతల సహకారం...



బీరన్న ఉత్సవాలకు పలువురు దాతలు వారి సహకారాన్ని అందించగా ఉత్సవ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. బండారు మోహన్ రూ. 50 వేలు, మంత్రి సీతక్క రూ. 1 లక్ష, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావు రూ. 50 వేలు, రైస్ మిల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్ రూ. 10 వేలు, ములుగు లోని ప్రతి యాదవ కుటుంబం నుంచి రూ. 2500 ల చొప్పున విరాళాలు సేకరించుకొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. నూతనంగా ఆలయ నిర్మాణం కోసం కూడా దాతలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజా కమిటీ సభ్యులు గోపు చంద్రమళ్ళ, గొర్రె అంకూస్, బైకాని చిన్న కొమురయ్య, బైకాని బైకులు, ఇమ్మడి రమేష్, కొనుపుల కుమార్, బైకాని సాగర్, గుండెబోయిన కుమార్, ఒజ్జల లింగన్న, బైకాని నటరాజ్, ఇమ్మడి బిక్షపతి, బండారి కుమార్, గొర్రె సమ్మయ్య, జక్కుల రమేష్, గోపు బొందయ్య, బోయిని రాజు, బోళ్ల రవి, గుండెబోయిన పోశాలు, ఎల్లావుల సమ్మయ్య, గండ్రకోట కుమార్, ఇమ్మడి మల్లయ్య, బైకాని ప్రకాశ్, బైకాని రాజశేఖర్, ఇమ్మడి రాజు, బొంతల వేణు, ఒజ్జల కుమార్, బొంతల రాజు, గండ్రకోట సందీప్, బాషబోయిన కుమార్, నన్నెబోయిన లింగయ్య, ప్రకాశ్, గొర్రె జంపయ్య, గొర్రె రాజు, జక్కుల రమేష్, నరేష్, కృష్ణ, సంపత్, చిన్న ఓదెలు, మర్రి అఖిల్, జక్కుల శ్రీకాంత్, ఒజ్జెల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# బీరన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

### యాదవ కులస్థులకు అండగా ఉంటా
### రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు

*జిల్లా గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్*

ములుగు, మే 9, ప్రభాతవార్త : బీరన్న కళ్యాణ మహోత్సవానికి ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ బీరన్న కళ్యాణ మహోత్సవ కమిటీకి గురువారం రూ. 10,016 లు అందజేశారు. గత కొద్ది రోజులుగా ములుగు జిల్లా కేంద్రంలో బీరన్న కళ్యాణ మహోత్సవ వేడుకలు యాదవ కులస్థులు ఘనంగా జరుపుకుంటున్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ బుధవారం రాత్రి బీరన్న దేవాలయం వద్దకు చేరుకొని వేడుకల్లో పాల్గొని యాదవ కులస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరన్న దేవాలయం విశిష్టతతో పాటు బీరన్న ఉత్సవాల ప్రత్యేకత పూజల గురించి



యాదవ పెద్దలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు. బీరన్న దేవాలయ నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీరన్న కళ్యాణ ఉత్సవ కమిటీ సభ్యులు, యాదవ పెద్దలు, యాదవ కులస్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులలో పనిచేసే బృందాలు పకడ్బందీగా పనిచేయాలి

**-ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి**

**-పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి**

**-ఎన్నికల అబ్జర్వర్ రచిత్‌రాజ్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సరిహద్దులలో ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టులలో పనిచేసే బృందాలు చాలా పకడ్బందీగా ఉండి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన డబ్బు, మద్యం, గంజాయి లాంటి వస్తువులు సరఫరా అయ్యే అవకాశం ఉంటుందని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్ అన్నారు. గురువారం మొరంపల్లిబంజరలోని అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్‌తో కలిసి ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. అకౌంటింగ్ బృందాలు, వీడియో సర్వేయింగ్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్నందున ఎంపీ బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బు, మద్యం రవాణా చేసే అవకాశం ఉన్నందున, మోటార్ సైకిల్ మొదలుకుని పెద్ద వాహనాల వరకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. తనిఖీల్లో పట్టుబడ్డ డబ్బు, ఇతర వస్తువులు ప్రతీది రికార్డుల్లో పొందుపరచాలని, ప్రతీది వీడియో కవరేజ్ చేయాలని అన్నారు. అనంతరం సారపాకలోని బీపీఎల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆరు పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించి ప్రతి పోలింగ్ స్టేషన్‌లో తప్పనిసరిగా కరెంటు, మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపులు, పోలింగ్ సిబ్బందికి ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, అలాగే పోలీస్ స్టేషన్‌ల ముందు ఓటర్లు బారులు తీరి ఉన్నప్పుడు వారికి ఎండలు తగలకుండా షామియానాలు ఏర్పాటు చేయాలని, మంచినీరు మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని అందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, బూర్గంపహాడ్ తహసిల్దార్ ముజాహిద్, మణుగూరు తహసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాచలంలో మంత్రి తుమ్మల పర్యటన

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పర్యటించారు. ముందుగా భద్రాచలం మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య నివాస గృహంకు చేరుకున్న మంత్రి తుమ్మల అక్కడ అల్పాహారం ఆరగించారు. అనంతరం కే.కే ఫంక్షన్‌లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో పలువురు చేరిక సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. తదుపరి వీరభద్ర ఫంక్షన్‌హాల్‌లో సీపీయం పార్టీ నిర్వహించిన సభలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. అనంతరం రామాలయం కాటేజీకు చేరుకుని ఆలయ అభివృద్ధికి సంబంధించిన విషయాలను సేకరించారు. ఆలయ ప్రగతికి కోసం నివేదిక సిద్ధం చేస్కుకోవాలని దేవస్థాన అధికారులకు మంత్రి తుమ్మల సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో ఎన్నికల అబ్జర్వర్‌లు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఎలక్షన్ అబ్జర్వర్‌లు రచిత్‌రాజ్ ఐపీఎస్, ధ్రుపాటి ఉమాకాంత్ ఒడిస్సా ఐఆర్ఎస్‌లు దర్శించుకున్నారు. ముందుగా వీరికి జనరల్ అబ్జర్వర్ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పినపాక ఏఆర్ఓ ప్రతీక్ జైన్ ఘనస్వాగతం పలికారు. అదేవిధ:గా దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న అబ్జర్వర్‌లకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని శ్రీస్వామి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయి ద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.